VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

పుటలు 12 | విజయవాడ • 3 నవంబరు 1962 • శనివారం | సంచిక 206

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మలెపిసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథే రఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ నూరాపురం. కర్నూలు జిల్లా

అశోకా ఆమ్లా బ్రిలియంటైన్
నల్లని కురులకు
చల్లని గుణమునకు
మరులు గొల్పు
పరిమళమునకు
ప్రసిద్ధి చెందినది
విజయాకెమికల్స్,... మద్రాస్.7.

చైనా దురాక్రమణపై భారత కమ్యూనిస్టుపార్టీ ఖండన

మాతృదేశ సంరక్షణకై ప్రజలందరూ సమైక్యంగా నిలబడాలని విజ్ఞప్తి

రక్షణ ఏర్పాట్లు బలపర్చడానికీ, ఉత్పత్తి నధికం చేయడానికీ దీక్ష బూనాలని పిలుపు

సెప్టెంబరు 8 నాటి పరిస్థితి ప్రాతిపదికగా రాజీసంభాషణలకు చైనాను ఒప్పించమని ప్రపంచ ప్రజాతంత్ర శక్తులకు విజ్ఞప్తి

ఢిల్లీలో సమావేశమైన కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానం పూర్తిపాఠం

న్యూఢిల్లీ, నవంబరు 1

భారతదేశంపై చైనా దురాక్రమణ జరిపిందని, మాతృదేశ రక్షణకై ప్రజలంతా ఐక్య కృషి చేయాలని ఐక్యదళ పార్టీ చైర్మన్ శ్రీ యస్ ఏ డాంగే అధ్యక్షతను సమావేశమౌతున్న జాతీయ సమితి నేడుతీర్మానించింది సెప్టెంబరు 8 నాటి పరిస్థితిని పునరుద్ధరిస్తే సంభాషణలకు సిద్ధమని భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా బలపరచింది 'అమెరికా సామ్రాజ్యవాదుల కీలుబొమ్మగా' నెహ్రూ వ్యవహరిస్తున్నాడని చైనా చేస్తున్న ప్రచారాన్ని విరసించింది. సంఘర్షణలను ఆపి, సెప్టెంబరు 8వ నాటి స్థితి ప్రాతిపదికపై సంభాషణల కనుకూల వాతావరణం కలిగించవలసిందిగా ప్రపంచంలోని అభివృద్ధికర శాంతికాముకశక్తులన్నింటికీ విజ్ఞప్తి చేసింది మాతృదేశ రక్షణకై అఖిలపక్ష కమిటీల నేర్పరచాలనీ, ఉత్పత్తి పెంపుదలకు, తటస్థవిధాన పరిరక్షణకు కృషిచేయాలనీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులందరికీ ఆదేశమిచ్చింది.



శ్రీ డాంగే

తీర్మానం పూర్తిపాఠం ఇదే ఉంది న్యూఢిల్లీలో సమావేశమౌతున్న భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి, ప్రస్తుత విపత్కర పరిస్థితి లో చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా, మాతృదేశ రక్షణకై భారత ప్రజలలోని అన్ని వర్గాలు ఏకం కావాలని విజ్ఞప్తి చేస్తోంది. దేశ రక్షణకై జాతీయైక్యతి అవసరమని ప్రధాని నెహ్రూ చేసిన ఉత్సాహపూరిత విజ్ఞప్తిని బలపరచే దేశ భక్తియుత శక్తు లన్నింటితోనూ, కమ్యూనిస్టు పార్టీ తన సయోధ్యను తెలియజేస్తున్నది.

విపరీతమైన గడ్డుపరిస్థితులలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శిస్తున్న మన సైనికులకు జాతీయసమితి వినయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నది సరిహద్దుల రక్షణకై బలు వైన తమ ప్రాణాలను అర్పణజేసిన భారతి పుత్రుల స్మృత్యర్థం, జాతీయ సమితి నైవేద్యు సమర్పిస్తున్నది.

చైనా దురాక్రమణకు వ్యతిరేకంగానూ, దేశరక్షణ కొరకు గత కొద్ది కాలాలుగా దేశమంతటా అపూర్వమైన ప్రజాసంరంభం వ్యక్తమైంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో, కమ్యూనిస్టుపార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా కమిటీలు ఇతర జాతీయశక్తులతో చేయి చేయి కలిపి, దేశరక్షణకై ప్రజలను సమీకరించడంలో కృషి చేశాయి.

మాక్ మాహాన్ రేఖను అతిక్రమించబోమని, గత మూడేండ్లుగా ఇచ్చిన వాగ్దానాలనూ, వీటిని ఉల్లంఘించి, చైనా సాయుధ బలగాలు పెద్ద ఎత్తున ఈ అంతర్జాతీయ సరిహద్దురేఖను బాహాటంగా అతిక్రమించి, భారత భూభాగంలోని పెక్కు స్థావరాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇదే సమయంలో లడక్‌లోని మన స్థావరాలపై చైనా సేనలు కాడి ప్రారంభించాయి.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పరిపాలనా కాలంలో జరిగిన ఒప్పందంవలన మాక్ మాహాన్ రేఖ ఏర్పడ్డదనీ, కనుక అది చట్టవిరుద్ధమైనదనీ, చైనా ప్రభుత్వం పదే పదే చేస్తున్న వాదనలు పూర్తిగా నిరాధారమైనవి. భారత దేశంపై జరిగిన దురాక్రమణకు ఏవిధంగానూ ఈ వాదనలు సమర్థింపజేవు. ఏ పాక్టుతోగాని, ఏ వాదనతోగాని, ఈ పరిస్థితిని ఉల్లంఘించడం అంటే భారత భూభాగంపై దురాక్రమణ జరపడం తప్ప మరొకటి కాదు.

జాతీయ రక్షణ కృషి లో పెద్ద సంఖ్యలో పాల్గొంటూ, దేశభక్తియుతమైన దేశీయ కార్యాచరణరూపాలలో భాగస్వాములైన, కమ్యూనిస్టుపార్టీ సభ్యులను, సానుభూతిపరులను జాతీయ సమితి అభినందిస్తున్నది.

ప్రజలందరితోనూ ఐక్యమై, దేశ రక్షణ కృషిలో మరింత తీవ్రంగా

(మిగతా 2 వ పేజీలో)

కమ్యూనిస్టుపార్టీ తీర్మానంపై జ్యోతిబాసు వ్యాఖ్య

కలకత్తా, నవంబరు 1

చైనా దురాక్రమణ జరిపిందని తెలుగుతూ భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి చేసిన తీర్మానంమీద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబాసు తక్షణం తనకు కలుగుతున్న అభిప్రాయాన్ని చెబుతూ, కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి తీర్మానానికి పార్టీ సభ్యులందరూ, అన్ని కాలాలూ తప్పనిసరిగా బద్ధులవుతారని అన్నారు.

ఆ తీర్మానంపై వ్యాఖ్యానించమని శ్రీ బాసును పి టి. ఐ విలేకరి అడగగా "ఆ తీర్మానంకోసం ఆతురతతో ఎదురు చూస్తున్నాను" అని చెప్పారు. అయితే దానిని గురించి విపరంగా చెప్పలేనేముందు తాను జాతీయ సమితి సమావేశానికి వెళ్లలేక పోయినందున ఆ తీర్మానాన్ని ఆమూలాగ్రంగా పఠించవలసివున్నదని చెప్పారు

పశ్చిమ బెంగాల్ శాసనసభలో శ్రీ జ్యోతిబాసు ప్రతిపక్షనాయకులు. పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సభ్యులు ఒకటి రెండు రోజులలో తిరిగి రానున్నారనీ, ఆ తర్వాత తీర్మానాన్ని పరిశీలించడానికీ, దానిని ఆచరణలో పెట్టడానికీ, కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశ మవుతుందనీ చెప్పారు.

"ఆ తీర్మానంలో తెలిపిన ఆదేశాలకు సంబంధించిన వివరాలను ఆ తర్వాతరాష్ట్ర సమితి రూపొందిస్తుంది అని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

"యుద్ధాన్ని ఆపి, సెప్టెంబరు 8 స్థానాలకు ఉభయులూ వెళ్లాలి"

భారత, చైనా ప్రధానులకు నాజర్ చతుస్సూత్ర పథకం

చైనాప్రభుత్వ నిరాకరణ

కైరో, నవంబరు 1

భారత - చైనా సరిహద్దు పరిష్కారానికి నాలుగు అంశాలతో అధ్యక్షులు నాజర్ భారత, చైనా ప్రధానులకు పంపిన ప్రతిపాదనను ఐక్య అరబ్బు అధ్యక్షసమితి నేడు అధికారరీత్యా ప్రకటించింది. యుద్ధాన్ని వెంటనే ఆపివేసి, సెప్టెంబరు ఎనిమిది నాటి స్థానాలకు ఉభయపక్షాల సేనలూ పోవాలని, నాజర్ పథకం ప్రతిపాదిస్తుంది.

నాజర్ పథకంలో ఈ దిగువ అంశాలున్నవని అధికార ప్రకటన తెలుపుతుంది:

1. యుద్ధాన్ని తక్షణం ఆపివేయాలి.
2. ఛుటేపల అక్కాబరు ఇరుపక్షదళ తేడీని సాయుధ సంఘర్షణలు ప్రారంభం కాకానికి పూర్వపు స్థానాలకు, అంటే సెప్టెంబరు ఎనిమిదవ తేదీకి పూర్వపు స్థానాల కెనుకకు ఉభయ పక్షాలు తమ తమ సేనలను మరలించాలి.
3. ఉభయదేశాల సేనలను విడదీసి ఉంచేందుకోసం ఉభయ సైన్యాల మధ్య ఒక నిష్పక్షపాత మండలాన్ని ఏర్పాటు చేయాలి.
4. సరిహద్దు సమస్యకు సంబంధించిన అన్ని విషయాలనూ శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకునేందుకై ఉభయ పక్షాల మధ్య సంప్రతింపులను ప్రారంభించాలి.

ఉభయదేశాల మధ్య తీవ్రమవుతూన్న యుద్ధ ప్రమాదాన్ని నిర్మూలించి, శాంతియుత పరిష్కారాన్ని సాధించేందుకు తగిన ప్రాతిపదికను

(మిగతా రెండవ పేజీలో)

చైనా నిరాకరణ

కైరో, నవంబరు 1

భారత, చైనా సరిహద్దు సమస్యా పరిష్కారానికి అధ్యక్షుడు నాజర్ చేసిన ఉతుస్సూత్ర పథకాన్ని చైనా నిరాకరించినదని, ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రభుత్వ కార్యనిర్వాహకవర్గ అధ్యక్షుడు అలిసాబ్రి నేడు ప్రకటించారు.

డచ్చి రాకుమారి ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 2

డచ్చి రాకుమారి బియాట్రిక్స్ ఇవాళ ఉదయం ఇక్కడి వచ్చారు. భారత దేశంలో ఈమె 12 రోజులు పర్యటించుకుంది.

"కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు పైదాడి రౌడీచర్య; దేశానికి హానికరం"

ప్రధాని నెహ్రూ ఖండన; హింసాచర్యలకు పూనుకోవద్దని కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 1

ఇక్కడ భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం మీద ఒకమూక చేసిన దాడిని ప్రధాని నెహ్రూ నేడు తీవ్రంగా ఖండించారు ఆ చర్య అత్యంత అనుచితమని, అది దేశానికి చెడ్డ పేరు తెస్తుందనీ చెప్పారు

సెన్సస్ అధ్యక్షునికి కేడిక్కడ చేసిన పౌర సన్మానం సందర్భంలో యీ దాడిని గురించీ, కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో కొంత సామగ్రిని తగలబెట్టడంగురించీ శ్రీ నెహ్రూ ప్రత్యేకంగా పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు

"భారత కమ్యూనిస్టుపార్టీ అనుసరించే విధానంమీద కొందరు బాధపడవచ్చు. అలా బాధను వ్యక్తంచేసే హక్కు వారికివుంది. కమ్యూనిస్టులదో విశిష్ట విధానం, అందులో విస్పష్టత ఏమీ వుంటో నాకు అర్థం కావడం లేదు. వారు కొన్ని కొన్ని సార్లు చెప్పేకోటీ, చెసేదోకటిగా వరిస్తూ వుంటారు దానినిమాచి ఎవరికైనా కోపంకలగవచ్చు, అయితే దీని అర్థం ఎవరైనా సరే గాడితప్పి ప్రవర్తించడంగాని, హుందా తనం కోల్పోవడంగాని అని కాదు ఇది దేశానికి చెడు పేరు తెస్తుంది.

"ఇదేమీ మన బలానికి చిహ్నం కాదు. మన మొక మహా కీకరంతమైన దేశాన్ని ఎదుర్కొంటున్నాం, ఆ పని చేయాలంటే ఏదో ఒక ఇంటిని తగలబెట్టడంవంటి చిలిపిచేష్టలతో సాధ్యమూలను కార్యాన్ని మనలను అందరినీ తిట్టిపోసేటటువంటే మన వ్యక్తిత్వ మీఅది. ఒక మూకపోయి ఇంటిని తగులబెట్టడం అంటే వ్యక్తిత్వ పొందిన ప్రజలకు తగని పని. ఇలాంటి తెలివి తక్కువతనం వల్ల ఢిల్లీనగరానికే చెడ్డపేరు వస్తుంది"

ఈ పౌర సన్మానం సందర్భంలో యీ ఘటనను ప్రస్తావించడం నిజంగా ప్రస్తుతం కాకపోయినా యీ విషయం గురించి ఢిల్లీ పౌరులకు చెప్పవలసినదని శ్రీ నెహ్రూ అన్నారు

"చైనా దండయాత్రకు ఉజ్జ్వల ఎర్రతిలో ఎదుర్కొని, ఉజ్జ్వలంగా నే విజయం సాధింప దలచామని మీరు అర్థం చేసుకోవాలనే నేను ఇలా చెబుతున్నాను. ఈ విధంగా కొంచెం తగలబెట్టడం ఏ మాత్రం ఉజ్జ్వల మార్గం కాదు సరికదా అది చాల అనుచిత చర్యకూడా.

"ధైర్యంతో, శక్తితో మనం ఈ దాడిని ఎదుర్కొంటామోనని ప్రపంచం ఎదుట మనం ఒక పరీక్షకు నిలబడిన ఈసమయంలో మీ సహాయం లభ్యమవుతుందనే ఆశిస్తాను. ప్రపంచం కండ్లన్నీ మనమీదనే వున్నాయి, ప్రపంచంయొక్క భారత ప్రతిష్ఠను కలవరం చేయరాదు"

కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో సామగ్రిని తగులబెట్టిన ఉదంతం "ఒక రౌడీచర్య, దేశానికి హానికరం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ సంజీవయ్య ఖండన

ప్రస్తుత సంక్షోభ సమయంలో అంతరంగికంగా హింసాత్మకత్వాలు ఏమూలలో జరిగినా అవి "ప్రభుత్వం ముందున్న సమస్యను ఇంకా పెంచుతాయి, శత్రువును ఎదుర్కొనే మన శక్తిని అడుకుంటాయి" అని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య నేడి

(మిగతా 2 పేజీలో)

"భారతీయుడుగా మన దేశంపై చైనా జరిపిన దురాక్రమణను ఖండిస్తున్నాను కమ్యూనిస్టుగా కమ్యూనిస్టు చైనా అనుసరిస్తున్న దుష్పాహస జాతీయతా విధానాని, నిరసిస్తున్నాను దేశ రక్షణకై దృఢ సంకల్పంతో ప్రజలంతా సమైక్యంగా నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నాను"

— నీలం రాజశేఖరరెడ్డి
కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ

అంగారక గ్రహానికి రోదసీ నౌక

సోవియట్ జయప్రదంగా జరిపిందని "టాస్" ప్రకటన

మాస్కో, నవంబరు 2

సోవియట్ దేశం నిన్న, నవంబరు మొదటి తేదీని అంగారక గ్రహం దిక్కుగా విశ్వాంతర నౌక నౌకదానిని జయప్రదంగా ప్రయోగించిందని 'టాస్' వార్తా సంస్థ నేడు ప్రకటించింది

భూమిమీద అంగారకగ్రహ కనీసపుమారం మూడున రశోట్ల మైళ్ళు. గ్రహాల గతినిబట్టి ఈ మారం ఆ కోట్ల 80 లక్షల మైళ్ళవరకు పెరుగుతుంది.

సోవియట్ ప్రయోగించిన రోదసీ నౌక అంగారక గ్రహాన్ని చేరుకోడానికి ఏడు మాసాలు పడుతుందని టాస్ తెలిపింది

ఈ రోదసీ నౌకలో 'అంగారక-1' అనే అంతర్గ్రహ కేంద్రం ఒకటి ఉన్నదని తెలిపింది.

ఈ రోదసీనౌక ప్రధాన లక్ష్యాలను 'టాస్' ఈ విధంగా వివరించింది.

1. అంగారక గ్రహయానం సందర్భంలో విశ్వాంతరాళాన్ని దీర్ఘకాలం పరిశోధించడం.
2. అంతర్గ్రహ రోదసీ రేడియో ప్రసారాలు.
3. అంగారక గ్రహం ఫోటోలు తీసి, వాటిని టెలివిజన్ ద్వారా భూమికి అందజేయడం. అగ్రహంపై జీవరాశు ఉన్నదీ లేనిదీ ఈ ఫోటోలతో తేలిపోతుంది.

అంగారక గ్రహానికి రోదసీ నౌకా ప్రయోగం జరగడం ప్రపంచంలో ఇదే తొలిసారి

సోవియట్ నిపుణులు నిర్మించిన ఒక

పధాని నెహ్రూచే రక్షణశాఖ స్వీకరణ

శ్రీ కృష్ణమీనన్‌కు రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ అప్పగింత

న్యూఢిల్లీ, నవంబరు 1

రక్షణశాఖ మంత్రిత్వాన్ని ప్రధాని నెహ్రూ నేడుదయం స్వీకరించారు. ముగ్గురు సైనికాధికారులు జనరల్ థాపర్, వైస్ ఎడ్మిరల్ బి ఎస్ సోమన్, ఎయిర్ మార్షల్ ఎ ఎమ్ ఇంజనీర్‌లను శ్రీ నెహ్రూ కలుసుకున్నారు ఇంతవరకు రక్షణశాఖ మంత్రిగా ఉన్న శ్రీ కృష్ణమీనన్‌కు రక్షణపరికరాల ఉత్పత్తిశాఖను ఇచ్చారు.

రక్షణశాఖలోని మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారియ్యర్, ఉప మంత్రి శ్రీ డి ఆర్. చావన్, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిగార్లతో కూడా శ్రీ నెహ్రూ కొద్దిసేపు మాట్లాడారు.

తొలి వార్తలు

శ్రీ కృష్ణమీనన్ ఇకముందు న్యూఢిల్లీలోనే దాతో రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖా మంత్రిగా వ్యవహరిస్తారు.

కాంగ్రెస్‌పార్టీ లోపలా-బయటా గల అభివృద్ధినిరోధకవరాలనుండి వచ్చిన ఒత్తిడే యీ మార్పుకు కారణమని తెలుస్తోంది.

శ్రీ కృష్ణమీనన్ ఇకనుంచి అతి కీలకమైన సామగ్రి, సాయుధములను పైనికాపరాలను ఆయుధ కేంద్రంలోనం కొత్తగా సృష్టించబడ్డ రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖకు మంత్రిగావుంటారు. ఈ కొత్తమంత్రిత్వశాఖవిధులూ, పాత ఎలావుంటాయో ఇంకా ఖచ్చితంగా తెలియరావడంలేదు. నూతనశాఖ విధులు నిర్వచిస్తూ కేంద్ర మంత్రివర్గ పత్రికా సమాచారం త్వరలోనే విడుదలవుతుందని తెలుస్తోంది.

ప్రస్తుతం ఆయుధాల ఫ్యాక్టరీలతోపాటు రక్షణశాఖ క్రింద పని చేస్తున్న అనేక సంస్థలున్నాయి. ఈ సంస్థలన్నీ నూతన మంత్రిత్వశాఖ అధీనంక్రింద వుంటాయో లేదో తెలియవలసేవుంది. అలాగే ప్రయివేటు, పబ్లిక్ రంగాలలో రక్షణావసర పరికరాల ఉత్పత్తిని ఈ నూతన మంత్రిత్వశాఖయాధ్వంతో జేరోహాడా తెలియకుండావుంది.

కొద్ది సంవత్సరాల క్రితం మీకు మీరుగా క్షయ వ్యాధిగ్రస్తుని విషయం ఏమిటి అని ప్రశ్నించుకున్నారా? ఆ సంవత్సరాలలో క్షయ బాగుపడని జబ్బని, ఆ వ్యాధి తగిలినవారు తిరిగి కోలుకోవటం అసేది లేదని, ఆ వ్యాధికి అతను బలిగావలసిందేనని అభిప్రాయపడేవారు మన పూర్వీకులు క్షయ వంశపారంపర్యముగా వచ్చే జబ్బని ఆ వ్యాధి నయంకాదని తలచేవారు. క్షయవ్యాధి బలిని కోరుతుందని అనేవారు.

కాని ఈరోజున క్షయవ్యాధినివ్యాపించకుండా, ఆటంకపరచ గలుగుతున్నాము అదుపులో వుంచగలుగుతున్నాము ఐనా ఇంకను యీ దేశంలో ప్రతిరోజు చాలమంది బలి అవుతూనే వున్నారు, ప్రతివారు సహాయపడితే ఒక వాటికి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించగలుగుతాము. సహాయం చేయుటలో ఒక మార్గము టి బి సీళ్ళు కొనుటయే. సీళ్ళు కొని మీ కవర్లమీద ఉపయోగించండి.

ఒక టి. బి. సీలు
పది నయా పైసలు
మాత్రమే

సీళ్లు దొరకుచోటు:
ది ట్యూబర్‌కు లోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, బరకతపురా, హైదరాబాద్ మరియు దానియొక్క యితర ఏజెన్సీలలోను

పదమూడవ సీల్ అమ్మకపు ఉద్యమం
(ది ట్యూబర్ కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వారిచే ప్రచురితమైనది)

పంపిణీదారులు.
గోకైడ్ ఓవర్సీస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56

విశాలాంధ్ర

దేశ రక్షణకై దీక్ష

చైనా దురాక్రమణ ఫలితంగా భారతదేశానికేర్పడిన విపత్కర పరిస్థితిలో కమ్యూనిస్టు పార్టీ వైఖరి ఏమిటి అనే ప్రశ్నకు సూటి సమాధానం:

ఏ పొరపాటు అవగాహన ఫలితంగా ఒక సోషలిస్టు దేశం శాంతి కాముకమైన భారతదేశం వంటి తటస్థ రాజ్యంపై సాయుధ చర్యలు జరిపి దుస్థితికి దిగజారిందనే ప్రశ్నకు సూటి వివరణ

నేటి క్లిష్టపరిస్థితిలో నెహ్రూ ప్రభుత్వ విధానాలను పూర్తిగా బలపరచటం కమ్యూనిస్టుల కర్తవ్యమనే సూటి ఆదేశం:

ఈ మూడు ముఖ్యాంశాలు భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి భారత - చైనా సరిహద్దు సమస్యపై ఆమోదించిన తీర్మానంలో అతిస్పష్టంగా వివరించబడ్డాయి

కనుకనే అనేక విధాలుగా ఈ తీర్మానం చరిత్రాత్మకమైనది

భారత-చైనా సరిహద్దు వివాదం ఏర్పడినప్పటినుండి ఆయా సందర్భాలలో కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి తన వైఖరిని తీర్మానాల రూపంలో వివరిస్తూనేవుంది.

తూర్పున మాక్‌మోహన్‌రేఖ, పశ్చిమాన సాంప్రదాయక సరిహద్దు భారతదేశానికి ఎల్లలని 1959 నవంబరులోనే మీరట్‌లో జరిగిన జాతీయ సమితి తీర్మానించింది. ఇది మూడేండ్లనాటి మాట.

ఆ విమ్మట సరిహద్దు సమస్య మరింత క్లిష్టం కాసాగింది సంభాషణలు విఫలమైనాయి. సరిహద్దుల రక్షణకు భారతప్రభుత్వం చర్యలు తీసుకోవలసివచ్చింది 1962 ఆగస్టులో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ సమితి, సరిహద్దుల రక్షణకు తగు చర్యలు తీసుకుంటూనే, సంభాషణల ద్వారా సమస్యా పరిష్కారానికి కృషి చేస్తున్న నెహ్రూప్రభుత్వ విధానాని) బలపరుస్తూ తీర్మానించింది

ఆ తర్వాత పరిస్థితి మరీ క్షీణించింది. అక్టోబరు 20 న చైనా తన సేనలను ముందుకు నడిపించి భారత స్థావరాలను ఆక్రమించుకో సాగింది ఆ సమయంలో జాతీయ సమితి సెక్రటేరియటు, మాక్‌మాహన్‌రేఖ రక్షణకై ప్రభుత్వం తీసుకుంటున్న అన్నిచర్యలను బలపరుస్తూ తీర్మానించింది.

గత పదిరోజులలో చైనా ప్రభుత్వం తన పాత వాగ్దానాలన్నిటిని విస్మరించి, మాక్‌మాహన్‌రేఖను దాటి, భారతదేశంపై దురాక్రమణనుజరిపింది. ఈ దుశ్చర్యలకు దేశమంతటా హాహాకారాలు బయలుదేరాయి. వివిధ రాష్ట్రాలలోని కమ్యూనిస్టుపార్టీ శాఖలూ, నాయకులూ చైనా దురాక్రమణను ఖండిస్తూ బహిరంగ ప్రకటనలు చేశారు ఆంధ్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖర రెడ్డిగారొక ప్రకటనచేస్తూ, "భారతీయుడుగా నేను చైనా దురాక్రమణను ఖండిస్తున్నాను కమ్యూనిస్టుగా కమ్యూనిస్టు చైనా అనుసరిస్తున్న దుస్సాహస విధానాన్ని విరమిస్తున్నాను" అని స్పష్టంచేశారు.

ఢిల్లీలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి ప్రస్తుత పరిస్థితులన్నిటిని చర్చించి చైనా దురాక్రమణను నిశితంగా ఖండిస్తూ తీర్మానించింది

కమ్యూనిస్టుపార్టీకి దేశభక్తిలేదని, చైనా కమ్యూనిస్టుదేశంకనుక అది దురాక్రమణ చేసినా విరు పట్టించుకోరని, తెలియక కొందరు, దురుద్దేశంతో కొందరు కమ్యూనిస్టుపార్టీపై చేసే దుష్ప్రచారం నిరాధారమని రుజువు చేసేందుకే ఈ గత చరిత్రనంతా మేము జ్ఞప్తి చేస్తున్నాం.

చైనా సోషలిస్టుదేశం. సోషలిస్టు వ్యవస్థకు రాజ్యవిస్తరణ అవసరంలేదు పొరుగుదేశంపై దురాక్రమణ జరపడం సోషలిస్టు మార్గాలకే విరుద్ధం అనా భారత సరిహద్దులపై చైనా దురాక్రమణ చర్యలకు తలపడది. అందుకు కారణమేమటి అనే సంశయానికి కూడా జాతీయసమితి సరియైన సమాధానమిచ్చింది.

నెహ్రూ ప్రభుత్వం శాంతి కాముకమైన తటస్థ విధానాన్ని అవలంబిస్తున్న ప్రభుత్వం. కనుకనే నెహ్రూ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ మొదటినుండి మొత్తంమీద బలపరుస్తున్నది కాగా నెహ్రూ ప్రభుత్వ అంచనాను గురించి చైనా కమ్యూనిస్టులు పూర్తిగా తప్పు అవగాహనలో ఉన్నారు నెహ్రూ "అమెరికా సామ్రాజ్యవాదుల ఏజెంటని" "డాలరు సహాయంకోసం ఆశపడి భారత ప్రభుత్వం అమెరికా ఏజెంటుగా తయారవుతున్న"దని నిరాధారమైన, వాస్తవిక విరుద్ధమైన నిందాపూరితమైన పిడినూత్రాలు చైనా కమ్యూనిస్టు నాయకుల ఆలోచనలో ప్రవేశించాయి. చెడు ఆలోచనలు ప్రవేశించనిరాదు, ఒకసారి అవి ప్రవేశించిన తర్వాత ఎంతటి దుందుడుకు విధానాలకైనా, ఎంతటి అవివేకపు చర్యలకైనా, అవి తోపతిస్తాయనడానికి చైనా వైఖరే తార్కాణం.

భారతదేశంపై చైనా జరిపిన దురాక్రమణ భారతదేశంలోని అభివృద్ధి కాముకులందరినీ దిగ్భ్రాంతి పరచింది అభివృద్ధినిరోధక శక్తులకు అపారమైన బలంచేకూర్చింది శాంతి కాముకులైన ఆఫ్రో ఆసియన్ దేశాలలో కలవరం కలిగించింది మిత్రులను శత్రువులుగా చేసుకునేందుకు మాత్రమే ఈ చర్య తోడ్పడింది సామ్రాజ్యవాదులకు మాత్రమే సంతసం కలిగించింది.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తన తీర్మానంలో చైనా కమ్యూనిస్టు నాయకుల ఈ అవగాహనను నిశితంగా విమర్శించింది ఆలోచనలోనూ, అవగాహనలోనూ, ఆచరణలోనూ, భారత కమ్యూనిస్టుపార్టీ, తన స్వంతవైఖరినే అనుసరిస్తుంది తప్ప, ఏ విదేశ కమ్యూనిస్టుపార్టీ భావాలనుగాని గుడ్డిగా స్వీకరించదని ప్రపంచానికి మరొకసారి స్పష్టంచేసింది

భారతదేశం నేడొక విపత్కర పరిస్థితి నెదుర్కొంటున్నది. భారత దేశంలోనేకాదు, ప్రపంచచరిత్రలోనే, ఇట్టి దుర్ఘటన ఒక సోషలిస్టు దేశం ఒక తటస్థ దేశంపై దాడిచేయడమనే విపరీత్యం - ఏనాడూ జరగలేదు శాంతిని వాంఛించే ప్రపంచ ప్రజాశక్తులందరికీ ఇదొక పరీక్షా సమయం.

సెప్టెంబరు 8 న చైనా సేనలు ఎక్కడ ఉన్నవో అక్కడికి అవి తిరోగమిస్తే సంభాషణలకు సిద్ధమేనని భారతప్రభుత్వం ప్రకటించింది. ఈ వైఖరిని కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి బలపరచింది రాజీ సంప్రతింపులకై కృషి చేస్తున్న ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌కూడా ఈ ప్రతిపాదన సమంజసమని అంగీకరించారు వీటిని అంగీకరించవలసిందిగా చైనాను కోరుతున్నారు

గౌరవ ప్రదమైన రాజీకి భారతప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంది. అందుకు ఆఫ్రో ఆసియన్ రాజ్యాలూ, తదితర మిత్ర రాజ్యాలూ చేస్తున్న కృషి జయప్రదం కావాలని ప్రతి ఒక్కరూ ఆశించితీరుతారు.

కాని ఈలోగా, భారత ప్రజలు, దేశరక్షణకై సర్వస్వం ధారపోయవలసి ఉంటుంది సరిహద్దులలో వీరోచితంగా పోరాడుతున్న మన సైనికుల సహాయార్థం ప్రధాని జాతీయ రక్షణ నిధికి విరివిగా విరాళాలివ్వాలి ఉత్పత్తిని అధికం చేయాలి అఖిలపక్ష రక్షణ కమిటీలు ఏర్పరచాలి. మనరక్షణకవసరమైన ఆయుధాలను ఏదేశం నుండి కొనటానికైనా మనం జంకనక్కరలేదు అయితే ఇతర దేశాల సైనికులను మన భూభాగంపై, మన తరపు సహాయంగానైనప్పటికి, ఆహ్వానించరాదు

ఉత్కృష్టపరిస్థితిలో ప్రభుత్వం ప్రజలపై అదనపుభారాలుమోపే చర్యలన్నిటిని ఉపసంహరించుకోవటం అవసరం అదనపు భూమి శిస్తు చట్టంపై చర్యనువాయిదా వేయాలని ఉ ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్ర ప్రభుత్వం కూడా అదేవైఖరి అవలంబించాలని కోరుతున్నాము

ఈ సరిహద్దు పోరాటాన్ని దీర్ఘకాల యుద్ధంగా మార్చాలని తటస్థ విదేశాంగ విధానాన్ని ప్రభుత్వం విసర్జించి, పాశ్చాత్యరాజ్యాల వైపు మొగుచూపేటట్టు చేయాలని, దేశంలోని జనసమూహం, ప్రజాసోషలిస్టుపార్టీ, స్వతంత్రపార్టీ వంటి అభివృద్ధి నిరోధకశక్తులు కృషి చేస్తున్నాయి. కాంగ్రెస్‌లో కూడా ఈవరాలకు మద్దతిచ్చే వారున్నారు రక్షణశాఖను కృష్ణమేననుండి తొలగించడంలో ఈ శక్తుల ఒత్తిడి కనిపిస్తున్నది

ఇవే దుష్టశక్తులు కమ్యూనిస్టుపార్టీని మిగతా జాతీయశక్తుల నుండి వేరుచేయాలని దౌర్జన్యకాండలకు తలపడుతున్నారు న్యూఢిల్లీలోని కేంద్ర కమ్యూనిస్టుపార్టీ కార్యాలయానికి నిప్పంటించిన కిరాతక చర్య ఇందులో భాగమే ఈ చర్యలను ప్రధానినెహ్రూనిర్ద్వంద్వంగా ఖండించటం ముదావహం ఇటి దౌరన్య చర్యలను ప్రజాతంత్రవాదులందరూ ఖండిస్తారనే విశ్వసిస్తున్నాము

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానం ప్రజలందరికి మార్గదర్శకం కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలందరికి అదికరదివిక ప్రస్తుత విపత్కరపరిస్థితిని భారతదేశం భారతజాతి భారత ప్రజలు సగౌరవంగా అధిగమించడానికి తోడ్పడే ప్రణాళిక

జాతీయ సమితి తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

పార్టీలోనవలసిందిగా జాతీయ సమితి పార్టీ సభ్యులకు, సానుభూతిపరులకు విజ్ఞప్తి చేస్తున్నది.

సరిహద్దు సమస్యా పరిష్కారానికి సంప్రదింపులు ప్రారంభించేందుకు సంబంధించిన వివరాలు విషయమై ప్రధాని నెహ్రూ అవలంబించిన వైఖరిని జాతీయసమితి సంపూర్ణంగా బలపరుస్తున్నది. సరిహద్దు విషయాన్ని శాంతియుత సంభాషణల ద్వారా పరిష్కరించుకోవడానికితాను సంసిద్ధంగా వున్నానని, ఇదే తన కోర్కె అని భారత దేశం మొదటినుండీ ప్రకటిస్తూ నే వున్నది.

నేడు కూడా, మన భూభాగంపై దండయాత్ర సాగుతూవున్న తరుణంలో, ఒక వైపు దేశ రక్షణకు అవసరమైన చర్యలన్నీ తీసుకొంటూనే, చైనా ప్రభుత్వంతో సంప్రతింపులకు సిద్ధంగా వున్నానని ప్రధాని నెహ్రూ పునర్నిర్దేశించారు. అయితే చైనా సైన్యాలు ప్రస్తుత దురాక్రమణ జాడులు ప్రారంభించకు పూర్వం వున్న స్థానాలకైనా, అంటే భారత ప్రభుత్వం సూచించినట్లు 1962 సెప్టెంబర్ 8 కి పూర్వంవున్న స్థానాలకైనా అని ఉపసంహరించుకో నే ప్రాతిపదిక పైనే ఇటువంటి సంప్రతింపులు జరగడానికి వీలుండనేది స్పష్టం.

సంభాషణలపై నెహ్రూ ప్రతిపాదనలకు సమర్థన

ప్రస్తుత సమస్యను అంతమొందించి, సంప్రతింపులకు మార్గం ఏర్పరచడానికి మిత్రదేశాలూ, ప్రభుత్వాలూ చేస్తున్న ప్రయత్నాలను కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సంతోషంతో గుర్తిస్తున్నది. సంప్రతింపులకు తగు వాతావరణం ఏర్పరచడానికి వీలుగా, భారత దేశం ప్రతిపాదించినట్లు చైనా తన సైన్యాలనుఉపసంహరించుకో నేలా చేయాలని, పోరాటం నిలుపుదలకు అనుకూలంగా తమ పలుకుబడినంతా వినియోగించాలని ఈ దేశాలకు, ప్రభుత్వాలకు ప్రపంచమంతటా అన్ని అభ్యుదయకర శక్తులకు, శాంతి కాముక శక్తులకు, జాతీయ సమితి విజ్ఞప్తి చేస్తున్నది.

ఈ క్షుణ్ణకొనసాగడంవల్ల ఆసియా - ఆఫ్రికా దేశాల సంఘీభావం చిచ్చున్నమవుతుందనీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ, జాతీయ స్వాతంత్ర్యం కోసమూ సాగే ఉమ్మడి పోరాటాన్ని బలహీనపరుస్తుందనీ, ప్రపంచశాంతికి ప్రమాదం తెస్తుందనీ ఇప్పుడందరికీ స్పష్టం అయివుండాలి.

దురాక్రమణ నుండి పవిత్రమయిన మనమాతృభూమిని రక్షించుకొంటూనే ఆసియాలోని ఇటువంటి పెద్ద దేశాల మధ్య యుద్ధం కొనసాగటము శోచనీయమే విపత్కారమనీ, దీన్ని తప్పించడానికి ప్రతి ఒక్కరు శాయశక్తులా కృషి చేయాలనీ ప్రజలు గుర్తిస్తున్నారు.

చైనా తప్పుడు అవగాహన

ప్రధాని నెహ్రూ "అమెరికా సామ్రాజ్యవాదుల ఏజంటు" అనీ, "అభివృద్ధి నిరోధకుల" కాకుకవనీ, "విస్తరణవా" అనీ, "అమెరికాకుండి ఇంకా ఎక్కువ ఆర్థిక సహాయం రాబటు కోవడానికై భారత ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదుల గులాముగా" వ్యవహరిస్తు న్నారని చైనా ప్రభుత్వం తమ పత్రికల్లోనూ, రేడియోప్రసారాలలోనూ చిత్రించడం క్షుద్ర తప్పని జాతీయ సమితి ఖండిస్తున్నది

నెహ్రూ నాయకత్వాన వున్న భారత ప్రభుత్వం శాంతి తటస్థ విధానాన్ని, యుద్ధానికి, వలస వ్యవస్థకూ వ్యతిరేకమైన విధానాన్ని అనుసరిస్తూ దేశ విశ్వవాదుల జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ ఆరవ మహాసభ ఇదివరకే ప్రకటించింది. అని విస్మరణ తత్వంగల ప్రభుత్వం కాదు. మూలవిషయాలలో సరిగానేవున్న ఈ విధానాన్ని నిరంతరం అమలుజరపడంలో తప్పులు సంభవించి నప్పటికీ, భారత ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకై పని చేయడంలేదు.

భారతప్రభుత్వం తటస్థ విదేశాంగ విధానమే యికముందూ కొనసాగిస్తుందని ప్రధాని నెహ్రూ దేశ ప్రజలను ఉద్దేశిస్తూ రేడియోలో చేసిన ప్రసంగంలో పునరుద్ఘాటించారు.

భారతప్రభుత్వ స్వభావాన్ని గుర్తించి అనుసరిస్తున్న విధానాలను గూర్చి, చైనావారికున్న అపగాహన పూర్తిగా తప్పని మనపార్టీమాజీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ అజయఘోష్ ఖండించారు. చైనా వంటి ఒక సోషలిస్టు దేశం, భారత దేశంతో తనకుగల ఒక సరిహద్దు వివాదాన్ని చైనికి బలంతో పరిష్కరించుకోవడానికి పూనుకొంటుందని, భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితిఎన్నడూ అనుకోలేదు కొత్తగా సంపాదించిన స్వాతంత్ర్యాన్ని శాంతియుతంగా పటిష్టం చేసుకోవడంలో నిమగ్నమై వున్న దేశంపైన, శాంతికివిరానికెందిన దేశంపైన, తటస్థ విదేశాంగ విధానం అవలంబిస్తున్న దేశంపైన, మొదటినుండీ చైనాతో స్నేహంగా మెలగుతున్న దేశంపైన, చైనికి నియంతృత్వం కాక, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగుతున్న దేశంపైన చైనా వంటి సోషలిస్టుదేశం దిగ్భ్రమ గలిగించే హక్కులతో ముందుకు వస్తుందని జాతీయ సమితి అనుకోలేదు.

ఈ దేశంలో మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలు, గ్రూపులూ బలపడటానికి, తటస్థ విదేశాంగ విధానానికి వ్యతిరేకమైన వాటి బలపడటానికి చైనా ప్రభుత్వం తప్పకు పైకి తోడ్పడింది. చైనా దురాక్రమణవల్ల కలిగిన ఫలితమేమంటే, దేశంలో ఈ శక్తులే బాగా పుంజుకొన్నాయి.

భారతదేశం తన తటస్థ విదేశాంగ విధానం వదలటంలో సేలా చేయడానికీ, దేశంలో యుద్ధోన్మాదం రెచ్చగొట్టడానికీ, భారతదేశాన్ని సామ్రాజ్య విరోధంలోనికి లాగడానికీ, ఈ అభివృద్ధి నిరోధకశక్తులు చైనా దురాక్రమణ వల్ల ఏర్పడిన పరిస్థితిని ఉపయోగించుకో చూస్తున్నాయి. తీవ్రత్వంతో మీరు దేశరక్షణలోనున్నా, శాంతిత్యాన్ని అపఖ్యాతి పాలు చేయడానికై ప్రయోగాత్మకం కలిగించే ప్రకారాలను, నీచాతినీచమైన అభూత కల్పనలనూ వ్యాపింపచేస్తున్నారు. ప్రధాని నెహ్రూ, భారత ప్రభుత్వమూ "శత్రువు పంత్ప్తిపరచే విధానం" "ఉగిసలాడే విధానాలు" అవలంబించడం జరుగుతున్నదని బహిరంగంగా ఆరోపిస్తున్నారు. విదేశాంగ విధానం పూర్తిగా మారిపోవాలని కోరుతున్నారు.

దేశంలో ఏర్పడిన ఈ అత్యవసర పరిస్థితి లో సకల ఒకభక్తియుతమైన శక్తులను బలపర్తరం చేయాలనీ, వాటి మధ్య ఐక్యతను నిర్మించాలనీ భారత కమ్యూనిస్టుపార్టీ గట్టిగా కోరుతున్నది వ్యాపార ప్రాపంచికపై ఏ దేశం నుండైనాసరే ఆయుధాలు కొనడానికి కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకం కాదు. అయితే విదేశీయులు సంబంధ మున దేశరక్షణ దళాలలో చేరడానికి కమ్యూనిస్టులు వ్యతిరేకం. భారతప్రజలూ, సాయుధ బలాలూ సంఘటితమై కోట్ల సంఖ్యలో ముందుకు కదిలారంటే తమ దేశాన్ని తామురక్షించుకోగలరు. ఇందుకోసం ప్రభుత్వమూ, ప్రజలు తమ శక్తి యుక్తులన్నీ ఒడ్డి కృషి చేయాలి.

ఉత్పత్తి పెంచడం, సాయుధ బలాలకోసం ధనం సేకరించడం మొదలగు కర్తవ్య నిర్వహణకై జాతీయంతా ఐక్యంగా కృషి చేయాలని ప్రధాని నెహ్రూ ఇచ్చిన పిలుపును ప్రజానీకం అత్యుత్సాహంగా అందుకొన్నది.

దేశ రక్షణకు కమ్యూనిస్టుపార్టీ దీక్ష

జాతీయ ఐక్యత పెంపుదలకు, దేశ రక్షణకు, ప్రజల స్థైర్యం మన దృఢతరం చేయడానికీ కొనసాగే అన్ని కార్యక్రమాలూపార్టీలో సంపూర్ణంగా పాల్గొనేందుకు కమ్యూనిస్టుపార్టీ దీక్ష వహిస్తున్నది.

ప్రస్తుత పరిస్థితులలో ధరలను పెంచడం, సరకులను దాచివేసి నిల్వచేయడం మొదలగు కార్యకలాపాలకు పాల్పడే జాతీయ వ్యతిరేక, సంకుచిత వర్గాలను గూర్చి ప్రధాని తన విజ్ఞప్తిలో చేసిన హెచ్చరికను జాతీయ సమితి అందరి దృష్టికి తెస్తున్నది. దేశరక్షణ దెబ్బతినే లాగా ప్రజలను నష్టపరచి, తమ జేబులు నింపుకోడానికై ఈ స్వార్థపర వర్గాలు ఇటువంటి జాతీయ, సాంఘిక వ్యతిరేక పద్ధతులను కొనసాగిస్తున్నారు. ఇటువంటి ప్రజలకు సాంఘిక వ్యతిరేక స్వార్థపర వర్గాలుండి రక్షించడం అవసరం.

సామాన్య ప్రజానీకం ఒక వైపు దేశరక్షణలో పాల్గొంటూనే, రక్షణ భారాలన్నీ భుజాలపైన, గ్రామీణ ప్రజలపైన, మోపడం జరగకనే హామీని కోరుతున్నది. కాబట్టి కాసనసభలలో ప్రవేశపెట్టబడిన ప్రజావ్యతిరేక బిల్లులను ఆయా ప్రభుత్వాలు ఉపసంహరించుకొంటాయనీ, సామాన్య ప్రజానీకాన్ని ఐక్యపరచి, రణక్షేత్రానికి వారు స్వచ్ఛందంగా ఇతోధిక త్యాగాలకు పూనుకో నేలా దేశరక్షణ కార్యకలాపాలు సుస్థితం చేస్తాయని జాతీయ సమితి ఆశిస్తోంది.

చైనా దురాక్రమణపట్ల ప్రజల్లో వ్యాపించిన ఆగ్రహాన్ని తమ స్వార్థానికి వినియోగించు కోడానికి, కమ్యూనిస్టుపార్టీపై ద్వేషభావాన్ని రెచ్చగొట్టడానికి దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు ప్రయత్నిస్తున్న విషయం జాతీయ సమితి గమనించింది ప్రస్తుత పరిస్థితిలో ఇది జాతీయ ఐక్యతకు ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపును భంగపరిచడంతప్ప వేరు కాదు, జాతీయ విచ్ఛిత్తికి పూనుకోవడం తప్ప వేరు కాదు ఇటువంటి ప్రయత్నాలకు దేశభక్తియుతమైన ప్రజాస్వామిక శక్తులు సరియైన సమాధానమిస్తాయని జాతీయ సమితి విశ్వసిస్తున్నది,

పార్టీ సభ్యులకు విజ్ఞప్తి

జాతీయ రక్షణ కార్యకలాపాలకు అండగా దేశమంతటా ఏర్పడుతున్న ప్రజల కమిటీల క్రిందా మరుకగా పాల్గొనవలసిందిగా పార్టీ యూనిట్లకు, సభ్యులకు, పార్టీని బలపరిచే జాతీయ సమితి విజ్ఞప్తి చేస్తున్నది. పార్టీ యూనిట్లు, సభ్యులూ, పార్టీని బలపరిచేవారూ క్రింది చర్యలు తీసుకోవాలని జాతీయ సమితి విజ్ఞప్తి చేస్తుంది: జాతీయ రక్షణనిధి సేకరణకు కార్యక్రమాలు కృషి చేయాలి, రక్షణావసరాలకు ప్రజల జీవితావసరాలను ఉత్పత్తిని పెంపొందించడానికి పట్టుదలతో పనిచేయాలి గ్రామీణ ప్రజలను, దేశాన్ని దెబ్బతీసే దొంగవ్యాపారం, అధిక లాభాన్ని పెంచడాలను సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలి, గ్రామీణ సంక్షేమానికి సంబంధించిన రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉద్యమాలు పార్టీలకు, గ్రూపులకు, శక్తులకు వ్యతిరేకంగా నిరంతర ఆందోళన సాగించాలి భారతదేశం తటస్థత, శాంతికి శాంతి విధానం వదలకో నేలాగానూ, విద్యార్థుల అధ్యాపకవాద శిబిరం దయూదాక్షిణ్యాలపై ఆధారపడేలాగాను, భారతదేశం దీర్ఘకాల యుద్ధంలో చిక్కుకో నేలాగానూ జేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను వ్యతిరేకించాలి దేశ గౌరవానికి హుందాతనానికి అనుగుణమైన శాంతి యుత పరిష్కారం కోసం భారతప్రభుత్వం తీసుకో నే అన్ని చర్యలకు బలపరచాలి.

మాతృభూమి పవిత్రతను తన ఇతర భారతీయులతో కలసి కాపాడడంలో కమ్యూనిస్టు లందరూ తమ విక్షుబ్ధి ధర్మం నెరవేర్చుతారు కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి విశ్వసిస్తుంది.

యుద్ధ సలహా సంఘం

శ్రీ ఆనే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 1

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి అన్ని పార్టీల సభ్యులు, పార్లమెంటేరియన్లతోకూడిన యుద్ధ సలహా సంఘాన్ని ఏర్పరచాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆనే నేడు ఒక ప్రకటన చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి విరాళం

న్యూఢిల్లీ, నవంబరు 1

శ్రీమతి ఇందిరాగాంధి తనవద్ద మొత్తం నగల నన్నింటినీ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. చిన్నప్పుడు బొమ్మల పెళ్ళిళ్ళలోని బంగారు గాజులు, ఉంగరాలు, యితర నగలను మొత్తం 326 గ్రాములు బంగారాన్ని రిజర్వ్ బ్యాంకులో మనిట్టారు.

నాజర్ పథకం

(1 వ పేజీ తరువాయి)

నాజర్ పథకం ఖరారుచేస్తున్నదని ఈ ప్రకటన తెలుపుతుంది

భారత-చైనా ప్రధానులకు పంపడంతో పాటు, ఈ పథకాన్ని ఆసియా, ఆఫ్రికాల్లో భారత - చైనాలమధ్య ప్రస్తుత వైరాన్ని తొలగించి, దాని స్థానంలో శాంతిని తిరిగి నెలకొల్పేందుకు అవసరమయిన కృషిని గురించి సమానభావాలుగల దేశాల అధినేతలకు కూడా పంపారని ఈ ప్రకటన తెలిపింది.

అధ్యక్ష సమితి గత రాత్రి సమావేశమయిన తరువాత ఈ అధికార ప్రకటన వెలువడింది. అందులో ఇలా ఉంది:

"భారత, చైనా దేశాలమధ్య సరిహద్దులుగుర్తించిన తగాదా కార్యలను విద్య అరబ్బు రిపబ్లిక్ చాల ఆందోళనతో గమనిస్తూ వచ్చింది. ఈ పరిస్థితి ప్రమాదకర మయే దశకు, శీఘ్ర, సాయుధపర ప్రయోగం జరిగే స్థాయికి, దిగజారిపోకుండా ఉండగల దశకు అళను కదవి పెట్టకుండా నే, ఈ వార్తలను ఆందోళనతో గమనిస్తూ వచ్చింది.

"అణ్వస్త్రాలు ఇచ్చుకదక తేడీని చైనా, భారత సరిహద్దుపై సంఘర్షణలూ, పోరాటాలూ ప్రారంభం అవనే అయాయి. ఉభయ దేశాలమధ్య చీలికను పెంచడానికి ఈ ఘటనలు తోడ్పడ్డాయి. తగాదా సాయుధ పోరాటాల రూపం ధరించేందు కిని దారితీశాయి భారత, చైనా ప్రజలతో పన్నిహిత స్నేహ సహకారబంధాలు గల విద్యఅరబ్బు ప్రజలకిది చాల బాధ కలిగించింది.

"పరిస్థితి ఇంత తీవ్రమయినప్పుడు విద్య అరబ్బు రిపబ్లిక్ వట్టి ప్రేక్షకపాత్రను వహించ జాలదు అయితే ఇరువైపులా సంఘర్షణ అనేది

రేడియో

ఆదివారం, నవంబరు 4
శ 1884, కార్తీక 13

విజయవాడ

857.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 భక్తిరంజని: డి.వి. కృష్ణశాస్త్రి కృతులు, 6-55 ప్రసార తరంగిణి, 7-0 తె. వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి: సంస్కృత కార్యక్రమం; 7-45 త్యాగరాజస్తుతి సమాన్నాయం: ఎమ్మె బాలమురళీకృష్ణ, 8-0 ఆం. వా, 8-15 హిం. వా; 8-30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీతం, 8-45 పిల్లలకు పాటలు; 9-0 బచ్చాంకేలియే, 9-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్, 1-0 రంగవల్లి: స్త్రీల కార్యక్రమం, 1-50 తె. వా, 2-0 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగమ సంగీత్, 2-10 ఉ. వా; 2-30 బాలవినోదం, 3-0 విప్రనారాయణ. రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 4-15 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె.వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 8-0 సంగీత కచేరీ, 9-0 ఆం. వా; 9-15 లలిత సంగీతం, 9-30 ఫీ రి, 9-45 గానసుధ, 10-0 బయోలిక్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సు ప్రభాత్, 6-35 భక్తిరంజని (వి. వి.); 6-55 కార్యక్రమ వివరణ, 7-0 తె. వా; 7-15 సంగీత శిక్షణ (వి. వి.), 7-30 అమరవాణి: సంస్కృత కార్యక్రమం (వి. వి), 7-45 ప్రభాతి ముషిఫ్: ఖయాల్, 8-0 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీతం, 8-45 పిల్లలకు పాటలు; 9-0 బచ్చాంకేలియే, 9-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్, 1-0 రంగవల్లి: స్త్రీల కార్యక్రమం, 1-50 తె. వా, 2-0 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగమ సంగీత్, 2-10 ఉ. వా; 2-30 బాలవినోదం, 3-0 విప్రనారాయణ. రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 4-15 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 నగరవాణి: నివేదన - టాగూర్ పద్యాంజలి; 7-0 తె. వా, 7-15 ఖేల్ కే మైదాన్ మే: క్రీడా సమీక్ష (ఉర్దూ), 7-30 వాద్యబృందము, 8-0 చిత్రసీమ, 8-30 ప్రభాతి ముషిఫ్ ఖయాల్, 9-0 ఆం. వా; 9-15 ఉ. వా, 9-30 ఫీ రి; 9-45 సుగమ సంగీత్, 10-0 ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

39.42 మీ (3855 కిలోసై.)

ఉదయం: 6-30 హైద. ఎ. వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-0 హైద. ఎ. వలె, 8-30 టి. వి, విశ్వనాథన్, 9-30 సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హైద. ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం మధుర మణి అయ్యర్, 4-30 హైద. ఎ. వలె, 4-15 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 హైద. ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా. 7-15 గ్రామస్థులకు, 7-30 హైద. ఎ. వలె, 9-15 శాస్త్రీయ సంగీతం, 9-30 హైద. ఎ. వలె, 10-0 సంగీతామృతం; 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

మద్రాస్ - బి

211 మీ మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం 6-45 మంగళ గానం, 7-0 తె. వా; 7-15 సంగీతమంజరి, 7-30 మ. ఎ. వలె, 8-0 ఆం. వా, 8-15 మ. ఎ వలె; 9-15 సమాప్తి.

మధ్యాహ్నం: 10-40 ఆటవిడుపు, 11-30 కళారంగం, 12-0 హిందూస్థానీ సంగీత కచేరీ కార్యక్రమం, 12-30 పూర్వశాంతి: (తి. రి.), 1-0 వాద్య గోష్ఠి, 1-30 ఆం. వా; 1-40 గీతి మంజరి, 1-50 తె. వా, 2-0 మధుర గీతం, 2-10 పాపాయిలర్: పిల్లలకు [తమిళం], 3-0 బయోలిక్, 4-0 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-0 ఆం. వా, 6-05 ప్రాంతీయ కొయిదిగళ్, 6-15 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు [ఆంగ్లం], 6-25 కార్యక్రమ వివరణ [తమిళం], 6-30 కదంబం; 7-0 తె. వా; 7-15 వాద్యగోష్ఠి; 7-30 పడికాల్ మట్టుం పోదుమా: రేడియో సంక్షిప్త శబ్దచిత్రం [తమిళం]; 9-0 ఆం.వా, 9-30 ఫీ. రి, 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 సమాప్తి.

పరిషత్తుల, సమితుల పట్లు అధికారుల చిన్న చూపు

అనంతపురంలో ప్రత్యక్షంగా చూచిన మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారి మందలింపులు

అనంతపురం, నవంబరు 1

అనంతపురంజిల్లా పరిషత్ సమావేశంలో మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు పాల్గొని వివిధశాఖల పని యే విధంగా జరుగుతున్నదో అధికారులను, సభ్యులను అడిగి ఇటీవల తెలుసుకున్నారు. జిల్లా పరిషత్తులు, సమితుల సమావేశాలపట్ల అధికారులు చిన్నచూపు చూస్తూ హాజరుకావడంలేదనీ, ప్రతి జిల్లాలో కూడా యీ పరిస్థితియేర్పడిందనీ అన్నారు. పరిషత్తులకు, సమితులకు సంబంధించిన అధికారులు సమావేశములకు తప్పక హాజరై పరిస్థితులను అవగాహన చేసుకోవలెననీ, అట్లు హాజరుకానివారిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందనికూడా చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రణాళికామంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డిగారు ఇటీవల యిక్కడికి వచ్చిన సందర్భములో పరిషత్ చైర్మన్ శ్రీ కె పి శాగిరెడ్డిగారు తమకు అధికంగా గ్రాంటులు మంజూరు చేయవలసిందిగా కోరారు.

జిల్లా పరిషత్ డిప్యూటీ సెక్రటరీ శ్రీ రామకృష్ణయ్యగారిని విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకల కారణంగా గట్టిగా మందలించి పాటిని చక్కబరచాలన్నారు.

పంచాయతీబట్టిం సవరించబోతున్నామనీ, గ్రామ పంచాయతీల సమావేశాలు నెలకు ఒకసారైనా జరుపకపోతే రద్దుచేసేటట్లు చూస్తామనీ, జిల్లాకు కలెక్టరు వలెనే గ్రామానికి విలేజి లెవల్ వర్కర్ ప్రవర్తించి పని చేసేటట్లు మాడాలని అన్నారు.

విద్యాశాఖలో టీచర్లను మాటిమాటికి బదిలీలు చేయడంవల్లను, స్కూళ్లు అప్‌గ్రేడు చేయడం వల్లను విద్యార్థులు పెరగడం లేదన్నారు. విద్యా సంవత్సరం జూన్ నుంచి ఏప్రిల్ నెలవరకు టీచర్లను మార్చకూడదని, ఒకవేళ శిక్షణ చర్య క్రింద మార్చవలసి వస్తే ఆ విషయం శాఖలవారితో సహా ప్రభుత్వానికి తెలుపక పరచాలన్నారు.

పదిలక్షలు ఖర్చుపెట్టి భావులు త్రవ్వడానికి డిల్లింగు మిషనులకు ఆర్డరిచ్చినామనీ, వచ్చిన వెంటనే జిల్లాలకు సప్లయిచేయగలమనీఅన్నారు.

తర్వాత ప్రభుత్వ ఆర్ట్సుకాలేజీలో ప్రిన్సిపాల్ శ్రీ దీనదయాల్ గారి అధ్యక్షతను జరిగిన విద్యార్థుల సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రికి జిల్లాలోని కొన్ని ముఖ్యమైన కరువు ప్రాంతాలను జిల్లాకలెక్టరు శ్రీ మజులీ హక్ గారు చూపించారు. కొన్ని గ్రామాలలో త్రాగు నీటికై రెండు మూడు మైళ్ళ దూరం పోవడం ఖుద్దున చూపించారు.

ఆ తర్వాత తిరిగి జిల్లా పరిషత్ సమావేశం జరిగింది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. శ్రీ. ఆదినారాయణరెడ్డిగారు పంపిన ప్రశ్నలపై, చర్చ జరిగింది. శ్రీ ఆదినారాయణరెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని స్కూళ్లు ప్రారంభించి, తీసంవత్సరాలైనప్పటికిని బల్లలుగాని, బెంచీలుగాని లేవనీ, కడకు బ్లాకు బోర్డు, మ్యాపులు కూడాలేని పరిస్థితులున్నాయనీ, ఫండ్సులేవని సాకు చెప్పి తప్పించుకోవడం కుబేరిగా యెంచుకున్నారనీ, పోనీ, సభ్యుల దృష్టికైనా తెచ్చినారా అంటే అదీ లేదనీ విమర్శించారు.

శ్రీ విదుకల్లు పుణశేషన్ ఎం. ఎల్. సి. గారు మాట్లాడుతూ పక్షపాతముతో తమ గ్రూపువారు యేర్పరచిన కమిటీ స్కూళ్ళను పైరికి మంజూరు చేస్తున్నారన్నారు. అందుకు కంబదూరు స్కూలును ఉదహరించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వెంకటస్వామిగారు మాట్లాడుతూ, ప్రభుత్వం రాష్ట్రంలో మొత్తంమీద మూడు ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ స్కూళ్ళను స్థాపించుతున్నదనీ, అందులో ఒకటి అనంతపురం జిల్లాకు ఇవ్వ సంకల్పించినదని, జిల్లా పరిషత్తు మూడు లక్షలు సేకరించి ప్రతి సంవత్సరము రు. 25000 ఖర్చు పెట్టగలిగితే 20 లక్షల విలువైన స్కూలు ప్రభుత్వం స్థాపించగలదనీ అన్నారు. అందుకు పరిషత్తు సభ్యులు సమ్మతి తెలిపినట్లయితే ఏర్పాటుకు జిలా కలెక్టరు అధ్యక్షతక్రింద ఒక కమిటీని వేశారు.

చర్చలలో ఇంకా శ్రీయుతులు కె. పి. తిమ్మారెడ్డి, పరసా రెడ్డి, పి వి. చౌదరి, టి. కె ఆదినారాయణ రెడ్డి, జి. వింగారెడ్డి, జి. పి వెంకన్న శ్రీమతి కె. వెంకటలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు. (వి. వి)

ఇళ్ళస్థలాల తారుమారు

వెల్లంపల్లి, అక్టోబరు 31

ఆదిలాబాద్ జిల్లాల కాన్సిటిపేట తాలూకా ధర్మారావుపేటలో లోగడ కలెక్టరు కేటాయించిన ప్రకారం కాకుండా పంచాయతీ అధ్యక్షుడు తన ఇష్టానుసారం ఇళ్ళస్థలాలు చూపించాడు. అందువల్ల ఒకరి స్థలంలో ఒకరు ఇళ్ళు కట్టుకొన్నారు. ఇప్పటికి సుమారు 18 ఇండ్లు కట్టబడినవి. తిక్కిన భూమి స్థానిక భూస్వాముల వకన్ దార్ల కింద, మరికొంత పంచాయతీ అధ్యక్షునికింద వున్నది.

గోదావరి తీరస్థ ప్రజల కడగండ్లు

రాజుపేట, నవంబరు, 1

గోదావరిపట్టీ (తీరస్థ) రైతుసంఘ కార్యదర్శి శ్రీ కాసుమంచి వీరశేఖరరావు ఇలా వ్రాస్తున్నారు:

"వరంగల్ జిల్లా ములుగు తాలూకాలో ఏటూరినాగారం మొదలు అఖిసేపల్లి, మల్లూరంవరకు అనగా గోదావరివర్తున 80 మైళ్ళ పొడవున 15 మైళ్ళ వెడల్పునగల ప్రాంతంలో పరిమైన నీటివనరులు శేషపోయినా చిన్న చిన్న కుంటలక్రింద కేవలం వర్షాధారంమీద మూగాణి పైరులు వేస్తారు. ఈ సంవత్సరం హస్త, చిత్త కార్తెలలో వర్షాలు లేశపోగా కోహిణిని మరిపించే విధంగా ఎండలు కాస్తున్నాయి. ఉత్తర కార్తెలో విపరీత వర్షాల మూలంగా ఉన్న చెరువులకు గండ్లు పడి, ఆ ఆధారం కాస్తా పోయింది. ఇప్పటికే బసంగి పైరులు ఎండిపోతున్నవి ఇక పెద్దపైర్ల విషయం చెప్పనక్కరలేదు. ఈ పరిస్థితులలో రైతులు విపరీతాందోళనలకు గురౌతున్నారు. కొన్ని పొలాలలో ఖర్చులు తేలటం ఆటుంచి విత్తనం తేలటంగూడ అనుమానాస్పదంగా ఉన్నది.

కాబట్టి ప్రభుత్వం వెంటనే కదలి తక్షణం దర్యాప్తు తీసుకోవాలని రైతు సంఘం కోరుతున్నది.

ఈ పథకాన్ని పరిశీలించి దెబ్బతిన్న చేలకు శిస్తుమాఫీ యివ్వాలి. గండ్లుపడ్డ చెరువులను వెంటనే మరమ్మతులుచేయించాలి.

ఇదివరలు ప్రకటించిన అందోళనలకు ఈ వానలకు అనకట్టలు కట్టేందుకు సర్వేయర్లను ప్రభుత్వం పంపింది. తరవాత ఇచ్చంపల్లి ప్రాజక్టు తయారౌతుందని, వీటికి డబ్బు ఖర్చుపెట్టరాదని నిర్ణయించింది. కాని యిప్పుడు ఇచ్చంపల్లిగూడ వెనకడుగు వేయడంతో ఈ నీటివనరులను కల్పించాలని కోరుతున్నాము.

ఒక్కొక్క జీవనానికి 2, 3 లక్షల రూపాయల ఖర్చుతో కొన్ని వేల ఎకరాలను పస్యక్షేత్రములుగా రెండుమంటలను పండించగల అవకాశం ఉంది. భూములు పారవంతమైనవైనా నీరులేక పోతున్నారు. కాబట్టి ఈ డాంలను కట్టించేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము."

క్వారీ వర్కర్సు యూనియన్

మంగళగిరి అక్టోబరు 31

గుంటూరుజిల్లా మంగళగిరిలో క్వారీ వర్కర్సు యూనియన్ వార్షికోత్సవం శ్రీ చల్లా మార్కండేయులు గారి అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ ఎ శివరామకృష్ణయ్యగారు యూనియన్ కార్యకలాపాలను గూర్చి, విద్య కార్మికోద్యమాన్ని గూర్చి మాట్లాడారు. కార్మికులకు టన్ను 1 కి లోగడ యిస్తున్న రేటు 1-12 నుండి 1-50 నా పైకి పెంపుదల చేయవలసిందిగా కంట్రాక్టర్లను, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నూతన సంవత్సరానికి యీ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షులు: శ్రీ ఎస్ వి సుబ్బరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ సింహాద్రి శివారెడ్డి, కార్యదర్శి: శ్రీ ఎ శివరామకృష్ణయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ పల్లపు అంకయ్య, కోశాధికారి. శ్రీ పల్లపు అంకమ్మ, కార్యవర్గసభ్యులు.

నిత్యవసరాలు చెల్లవా?

కొప్పూరు, అక్టోబరు 24

నిత్యవసరాలను ప్రభుత్వం వెలమణిలో నుండి ఉపసంహరిస్తున్నట్లుగా ప్రకటించకపోయినప్పటికీ తీసుకోవలసిన కొట్లు యజమానులు, మిరాశీదారులు నిరాకరిస్తున్నారు.

ఈ అరాలను వ్యాపకులు తీసుకుపెడికేకత్తించి చేస్తున్నారు. (వి వి.)

గుంటూరు విశేషాలు

మందుకువెళ్ళిన రోగిపై దౌర్జన్యం

గుంటూరు, నవంబరు 1

గుంటూరు పట్టణ యువజన సంఘం సహాయ కార్యదర్శి శ్రీ టి. నరసింహారావుగారిలా వ్రాస్తున్నారు:

గుంటూరుపట్టణ యువజన సంఘం కార్యకర్త శ్రీ ఎల్. కిషన్‌లాల్ గారు అక్టోబరు 10వ తేదీ సాయంత్రం పంటి బాధతో చికిత్సకోసమై "వ్యాజు వాలిటీ"కి వెళ్లగా అచ్చట ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న స్టాఫ్ మేల్ నర్సు జగన్ మోహన్ రావు ఒకటవ నెంబరుకు వెళ్ళమని చెప్పాడు. అక్కడకు వెళ్ళి విచారించగా, పాతచీటీలుమాత్రమే అక్కడ చూస్తారని, అర్జంటు కేసులు క్యాజువాలిటీలోనే చూస్తారని తెలిసినది తిరిగివచ్చి ఆదే నర్సుని విచారించగా, యిక్కడ కైటింగు కేసులు మాత్రమే చూస్తారని, తక్కినవి చూడరని, వెళ్ళిపొమ్మని చెప్పినాడు. కనీసం డాక్టరు దగ్గరకువెళ్ళి బాధను చెప్పుకొనానికైనా అవకాశం కల్పించకపోగా "లోపలకు వస్తే తంతాను, బైటకు పోరా" అంటూ అసభ్యంగా మాట్లాడాడు.

ఈ విషయమై 11వ తేదీన సూపరింటెండెంటుకు రిపోర్టు చేయగా, ఆయన కనీసం విషయాన్ని వినకనే నా పనికుండా నే, కంప్లేంయింటు వ్రాసి దాఖలు చేసుకోమని చెప్పాడు. తీవ్రమైన బాధతో అప్పటికి వచ్చే కోగులు ఎడల, ఒక నర్సు ఈ విధంగా ప్రవర్తించడం చాలా విచారకరం. అంతేకాదు, ఆస్పత్రి సూపర్నెంటు పరిపాలన ప్రభావం ఎలా వున్నదో దీనివల్ల బోధపడుతున్నది. కనుక కోగుల ఎడల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై తగిన దర్యాప్తు తీసుకోవాలని, ఆస్పత్రి పరిపాలకులు తమ పరిపాలనను సరిదిద్దుకోవాలని కోరుతున్నాము.

గుంటూరు లక్ష్మీనగర్‌లో మంచినీటి యిబ్బంది

గుంటూరు, అక్టోబరు 31

గుంటూరు (-2) లక్ష్మీపురంనుండి శ్రీ కొల్లా వెంకటేశ్వరరావుగారిలా వ్రాస్తున్నారు.

పండరీపురానికి ఉత్తరదిక్కున వున్న లక్ష్మీనగర్ లో మునిసిపాలిటీవారు యింతవరకు మంచినీటి పంపులను నిర్మించలేదు ప్రజలు మంచినీటికై అటు పండరీపురమో లేక రామస్వామి చెరువో పోవలసి వున్నది. ఏగ్రద్దుందో ఇళ్లలో పంపులు వేయించుకొన్నవారు తప్ప మిగతా వారందరికి యిబ్బందిగా వున్నది. కాన వెంటనే మునిసిపాలిటీవారు మంచినీటి పంపులను వాల్గుకోట్లు కూడలిప్రదేశాలలో ఏర్పాటుచేయవలసిందిగా కోరుతున్నాము.

అలాగే ఈ చేట పేరు కుండరీపురం పోస్టాఫీసులో లక్ష్మీపురమని, గుంటూరు మునిసిపల్ ఆఫీసులో లక్ష్మీనగర్ అని అంటున్నారు. కొందరి ఇండ్లకున్న బోర్డులపై లక్ష్మీనగర్ అని, మరికొందరి బోర్డులపై లక్ష్మీపురమని వున్నది. లక్ష్మీ పురం (లక్ష్మీనగర్) లో నిర్మించిన పథకమంతా పూర్వం హరిహర మహాల్ వ్యవస్థాపకులైన కీర్తిశేషులు రాజా వాసిరెడి హరిహరప్రసాద్ గారి చెందినది. వారు చింతపల్లి జమీందారులు. కావున ఈ చేట పేరు "హరిహరనగర్" అని పెట్టడం సమంజసం.

మునిసిపల్ అధికారులు వెంటనే దర్యాప్తు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాము.

విజయవాడ విశేషాలు

అరండల్ ధర్మసత్రంలో హరిజనులకు చోటులేదా?

విజయవాడ, అక్టోబరు 31

విజయవాడనుండి శ్రీ డి. ధైర్యానందంగారిలా వ్రాస్తున్నారు:

నా స్నేహితుడు ఈ నెలలో జరిగే స్కూలు ఫైనల్ పరీక్షల నిమిత్తం విజయవాడలో వున్న నా దగ్గరకు వచ్చాడు. "పదిరోజులు పాటు ఎక్కడైనా వుండి ఇదువుకొని పరీక్షలు వ్రాసి వెళతాను. నాకేదైనా వసతి చూపించవని" అడిగాడు.

పట్టణాల్లో పదిరోజులు వుండి అడ్డెవెల్లించి వెళ్ళడానికి సాధారణంగా యిట్లు దొరకవుకదా! అందువల్లనేదైనా సత్రంలో నీలుంటుందేమోనని నా స్నేహితుణ్ణి తీసుకుని స్థానిక అరండల్ సత్రంకు వెళ్ళాను. అక్కడ గదులు ఖాళీగా ఉన్నాయి. వ్యూను (స్త్రీ)ను అడిగితే, "మీరు ఎరుకో" అని ప్రశ్నించింది. "హరిజనులం" అని ఆలోచించకుండా సమాధానం చెప్పాం. ఇక్కడ హరిజనులకు, ముహమ్మదీయులకు తప్ప మిగతా అన్ని కులాలవారికి ప్రవేశముంటుందని ఆమె చెప్పింది. విశేషమేమంటే ఆ వ్యూను ముహమ్మదీయ స్త్రీయే.

అందరికీ ఉపయోగపడే ధర్మసత్రాల్లోనైనా కులతత్వాలు పోగొట్టడానికి గట్టి ధర్మాలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మాచవరం పరనాలయ దుస్థితి

విజయవాడ, నవంబరు 1

శ్రీ కె. గంగాజలం (మాచవరం) గారు యిలా వ్రాస్తున్నారు.

రెండు మూడు సంవత్సరములనుండి విజయవాడ 27వ వార్డు మాచవరంలో మునిసిపల్ వారిచే పరనాలయం నడుపబడుతున్నది. అక్కడి యజమానులు, విద్యార్థులు, అప్పటి మునిసిపల్ కౌన్సిలరు ఎంతో ప్రయత్నంచేసి దీనిని సంపాదించుకొన్నారు. అప్పటినుండి కొంతకాలంవరకు సక్రమంగా నే నడుపబడింది.

కాని గత 6, 7 మాసములనుండి పరనాలయాన్ని తెరవడంలేదు ఈ విషయం మునిసిపల్ అధికారులకు గూడా తెలుసు. పరనాలయం తెరవనందువల్ల ప్రజలు కనీసంవార్తలుకూడా తెలుసుకోలేకపోతున్నారు

దీనిని వెంటనే తెరవడానికి మునిసిపాలిటీ ఉండడం కడుకోదనియం.

ఒకవేళ మునిసిపాలిటీవారికి అటెండరు దొరకకపోతే మాచవరంలో నిరుద్యోగులుగావున్న యువకులు చాలామంది ఉన్నారు. వారిలో ఎవరికైనా ఈ ఉద్యోగం యివ్వవచ్చు

దిన పత్రికల వెంకట వారిందాలు కట్టడంచేత పరనాలయం తెరిచినా, తెరవకపోయినా ఏ ఇంట్లు మాత్రం కోల్పోవడల్లు లోపలపడకేసి కెళ్ళుతారు. ఆ చేపల్లు ఎవరికీ ఏ విధంగానూ ఉపయోగించడం లేదు.

కాన మునిసిపల్ అధికారులు యిప్పటికయినా తగు శ్రద్ధ వహించి ఈ పరనాలయాన్ని వెంటనే తెరిపించి సక్రమంగా ఇది నడిచేటట్లు చూస్తారని ఆశిస్తున్నాను.

కులు, మత ప్రాతిపదికపై ప్రభుత్వ ఉద్యోగులు ఏమైనా సంఘాలు ఏర్పరచితే వాటిని గుర్తించరాదని ప్రభుత్వం ప్రకటించింది.

నవంబరు 10 నుండి "కోర్కెలవారం" జరపండి

ఆంధ్రరాష్ట్రవిద్యుచ్ఛక్తి పనివారిసంఘం పిలుపు

విజయవాడ నవంబరు 1

నవంబరు 10 వ తేదినుండి 17 వ తేదివరకు "కోర్కెల వారం" జరపాలని ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి పనివారి సంఘ కార్యవరం విద్యుచ్ఛక్తి పనివారికి పిలుపు నిచ్చింది.

ఈ సమావేశం శ్రీ కె యల్. నరసింహం (యం. పి) గారి అధ్యక్షతను ఇటీవల ఇక్కడ జరిగింది సమావేశానికి రాయలసీమ, మాచ్‌ఖండ్, వీశేర, విశాఖపట్టణం, బొమ్మూరు, గుంటూరు, కృష్ణాజిల్లా మున్నగు దూరప్రాంతాల నుండి సభ్యులు హాజరయ్యారు.

యూనియన్ కార్యకర్త శ్రీ టి. సీతారామస్వామిగారి మృతికి సంతాపమును తెలియజేస్తూ తీర్మానించారు.

వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులు తమ తమ ప్రాంతములోని యూనియన్ కార్యకలాపముల గురించి వివరించి చెప్పారు

హైకోర్టులో రిట్ పిటిషన్ వేసినందుకు ఐ. యన్. టి. యు సి వారు కార్మికుల విశ్వాసాన్ని చెడగొట్టేందుకు సర్వేయర్లను ప్రభుత్వం పంపింది. తరవాత ఇచ్చంపల్లి ప్రాజక్టు తయారౌతుందని, వీటికి డబ్బు ఖర్చుపెట్టరాదని నిర్ణయించింది. కాని యిప్పుడు ఇచ్చంపల్లిగూడ వెనకడుగు వేయడంతో ఈ నీటివనరులను కల్పించాలని కోరుతున్నాము.

ఒక్కొక్క జీవనానికి 2, 3 లక్షల రూపాయల ఖర్చుతో కొన్ని వేల ఎకరాలను పస్యక్షేత్రములుగా రెండుమంటలను పండించగల అవకాశం ఉంది. భూములు పారవంతమైనవైనా నీరులేక పోతున్నారు. కాబట్టి ఈ డాంలను కట్టించేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము."

క్వారీ వర్కర్సు యూనియన్

మంగళగిరి అక్టోబరు 31

గుంటూరుజిల్లా మంగళగిరిలో క్వారీ వర్కర్సు యూనియన్ వార్షికోత్సవం శ్రీ చల్లా మార్కండేయులు గారి అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ ఎ శివరామకృష్ణయ్యగారు యూనియన్ కార్యకలాపాలను గూర్చి, విద్య కార్మికోద్యమాన్ని గూర్చి మాట్లాడారు. కార్మికులకు టన్ను 1 కి లోగడ యిస్తున్న రేటు 1-12 నుండి 1-50 నా పైకి పెంపుదల చేయవలసిందిగా కంట్రాక్టర్లను, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నూతన సంవత్సరానికి యీ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షులు: శ్రీ ఎస్ వి సుబ్బరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ సింహాద్రి శివారెడ్డి, కార్యదర్శి: శ్రీ ఎ శివరామకృష్ణయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ పల్లపు అంకయ్య, కోశాధికారి. శ్రీ పల్లపు అంకమ్మ, కార్యవర్గసభ్యులు.

నిత్యవసరాలు అరికట్టాలి

విడదవోలు అక్టోబరు 31

విడదవోలు శ్రీ సత్యన్నారాయణ లారీ వర్కర్సు యూనియన్ శ్రీ గొర్రెల వెంకన్న అధ్యక్షులుగా, శ్రీ ముత్యాల చిన్నసత్యన్నారాయణ కార్యదర్శిగా మరి 9 మంది సభ్యులుగా కొత్త కార్యవర్గం ఎన్నికయింది. (వి. వి.)

క్రీడలు

క్రొత్త స్కాలర్ షిప్పులు

ఆర్యా,

ఈ సంవత్సరము వివిధ కాలేజీలలో చేరిన షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తరగతుల, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యింతవరకు క్రొత్త స్కాలర్ షిప్పులను గ్రాంటుచేసి ఆయా కాలేజీలకు తెలియచేయకపోవడంవల్ల యీ విద్యార్థులు కాలేజీ ఫీజులను, హాస్టల్ ఫీజులను చెల్లించలేక అసౌకర్యములకు గురి అవుతున్నారు. కాలేజీ ఫీజుల్లో, పరీక్ష ఫీజు మొదలైన కొన్ని ఫీజులను యీ విద్యార్థుల చెల్లించనవసరంలేదని ప్రభుత్వ ఉత్తర్వు వున్నప్పటికీ యింకా ఆ ఫీజులను కట్టించుకుంటూనే వున్నారు. ఇదివరంగా గత పబ్లిక్ పరీక్షలకు డబ్బు చెల్లించిన ఎస్. ఎస్ ఎల్. సి. విద్యార్థులకు తిరిగి యింత వరకు ఆ డబ్బును వాపస్ చేయలేదు.

అందుచేత ప్రభుత్వము వెంటనే స్కాలర్ షిప్పులు గ్రాంటు చేయాలనీ, ఎస్. ఎస్.ఎల్ సి. విద్యార్థులకు గత పరీక్ష ఫీజులు మొదలయిన వాటిని వెంటనే వాపస్ చేయాలని కోరుచున్నాను. ఇట్లు,

గంజి నాగేశ్వరరావు, కడలి.

కృత్రిమంగా పెరుగుతున్న నూలు ధరలు

ఆర్యా,

అన్ని రకాల నూలు ధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నవి ముఖ్యంగా 40 నెంబరు అంతకు లోబడిన నూలు రకాలు మార్కెట్‌లో లభ్యం కావటంలేదు ప్రభుత్వం ఆకాదించిన ధర, 40 నెంబరు 10 పౌనుల కట్టకు రు 28.75 లు అయియుండగా మార్కెట్టులో రు 38 లకు కూడా దొరకటంలేదు మిల్లు యజమానులు హఠాత్తుగా పైరకాల నూలును వుత్పత్తి చేయటం ఆపడమే ఇందుకు కారణం

మన రాష్ట్రంలోని చేనేతపరిశ్రమకు సగానికిపైగా 40 నెంబరు అంతకు లోబడిన నెంబర్ల నూలు రకాలు అవసరం. కనుక ప్రభుత్వం యీ విషయాన్ని గమనించి ప్రతిమిల్లు కూడా పూర్వం తయారుచేసిన నూలు రకాలే తయారుచేసి తాము నిర్ణయించిన ధరలకు నూలు సప్లయి అయేందుకు ఏర్పాటుచేయాలి.

[illegible] యనములు, ఆప్టుసిల్కు దిగుమతులను నిషేధించటం మూలంగా వీటి ధరలు కూడా బాగా పెరిగినవి. స్వదేశంలో తయారు కాని రంగుల ధరలు అసలే మండిపోతున్నవి ఇవి చేనేత పరిశ్రమకు చాలా అతికిష్టమైనపరిస్థితులు. కాన ప్రభుత్వం తక్షణం నూలు ధరలను అదుపులో పెట్టి సక్రమంగా పరిశ్రమ అంతటికీ సరఫరా అయ్యేమార్గంచూడాలని రంగులు, రసాయనాలు, ఆప్టుసిల్కు దిగుమతికి అవకాశంకల్పించాలని కోరుతున్నాను. ఇట్లు,

నాగుల గురుపాదం,
కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్
మాస్టర్ నేతన్ల సంఘం, గుడివాడ.

రాంపురం

మందస, అక్టోబరు 31

శ్రీకాకుళంజిల్లా మందసా పంచాయతీ సమితిలోని "రాంపురం" పంచాయతీ (1960-61 కి) ఉత్తమ పంచాయతీ బహుమతి, రు 1000/- లను జిల్లాపరిషత్ నుండి బహుమతిగా పొందింది. ఈ పంచాయతీ అధ్యక్షులు శ్రీ నల్ల ఏకాంబరంగారు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు. నూటికి నూరుపాళ్లు పన్నులు వసూలు చేసినందుకు, ఆ పంచాయతీ ఏరియాలలో యిరిగేషన్ పనులు యెక్కువగా చేయించుటకు తోడ్పడినందుకు ఈబహుమతివచ్చింది.

చెన్నపురి ముదిరాజ సంఘ కార్యవర్గం

మద్రాసు, అక్టోబరు 31

చెన్నపురి ఆంధ్ర ముదిరాజ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ చెరుకూరి వెంకయ్యగారి అధ్యక్షతను ఇటీవల జరిగింది. కార్యదర్శి శ్రీ మామిడి అంజయ్యగారు సంఘ జమాఖర్చులను తెలిపారు. ముదిరాజ కులం వారికి బంజరు భూములు కేటాయించవలెననీ, ముదిరాజ విద్యార్థులకు ఉచిత వేతనాల నివ్వాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ కొంగితల రాఘవయ్యగారు అధ్యక్షులుగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

తనఖా బ్యాంకి ఎన్నికలపై 'స్టే'

చింతపల్లి, అక్టోబరు 31

ఈ నెల 21 వ తేదీన జరగవలసి యుండిన నర్సాపురం భూమి తనఖా బ్యాంకు ఎన్నికలు హైకోర్టువారి 'స్టే ఆర్డర్' వల్ల ఆగ



క్రీడారంగం:

అంతర్విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ పోటీలు

వాల్తేర్ ప్రేక్షకుల అఘాయిత్యం; ఆంధ్ర విశ్వవిద్యాలయాధిపతుల సముచిత వైఖరి

అంతర్విశ్వ విద్యాలయ దక్షిణ మండల ఫుట్ బాల్ పోటీలు ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరిగాయి అందులో పొరుగు రాష్ట్రాలనుండికూడ చాల విశ్వవిద్యాలయాలజట్టులు పాల్గొన్నాయి.

సెప్టెంబరు 22 న పోటీలు ప్రారంభమైనప్పటినుండి అతిథులుగా ఆటగాండ్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం చక్కని ఆతిథ్యమే ఇచ్చింది. కాని అదే వాతావరణం చివరంటా లేక పోవడం విచారకరం. వాల్తేయులో ఈ పోటీలు జరిగాయి గనుక ప్రేక్షకులుగా ఎక్కువమంది అక్కడివారు రావడం సహజం. అలాగే ఆంధ్ర విశ్వవిద్యాలయ జట్టు తుదిపందెంలో వెళ్లాలని వారు కోరుకోవడంకూడ అపహజమేమీ కాదు. అయితే తమ జట్టు విజయం ఇరు పోటీల చాలక్యంమీద ఆధారపడి ఉంటుందని తెలంచి, ఆ విషయాన్ని ఆటగాళ్ళకే వదలివేయాలిగాని ప్రేక్షకులు అక్రమంగా ఒకరోమ్ము గాచి ప్రత్యక్షంగా ఆటలో జోక్యం కలిగించుకొని, బలవంతాన తమ జట్టును నెగ్గింపజేసుకోవాలని ప్రయత్నించడం ఆ జట్టు గౌరవ ప్రతిష్టలను గాని, ఆతిథ్యమిచ్చే స్థలంయొక్క నిష్పక్షపాతాన్ని గాని శాపాడజాలదు. పైగా దక్కేది చెడుపేరే

ఈ ఫుట్ బాల్ పోటీల్లోకూడ వాల్తేరుఫు, ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులకు దక్కింది. చివరకు ఆచెడుపేరే

అక్టోబరు నాల్గవ తేదీన్లా మైసూరు, ఆంధ్ర విశ్వవిద్యాలయ జట్టులు తుది పోటీకి సన్నద్ధమయ్యాయి. మొదటిఅర్ధకాలంలో మైసూరు జట్టు కంటే ఆంధ్రజట్టు మెరుగనిపించుకొంటూ వచ్చింది. కాని రెండవ అర్ధకాలంలో మైసూరు జట్టు విజృంభించి ఆంధ్ర జట్టుకు 6 గోల్స్ ఎక్కువగోల్స్ చేసింది ఆంధ్రా జట్టు ఓడిపోవడం ఖాయమని తేలిపోయింది మరో మూడు నిముషాలలో ఆట ముగుస్తుందనగా ప్రేక్షకులంతా ఆటస్థలంలోనికి గుంపుగా వెళ్ళి ఆటకు భంగంకలిగించారు పూర్తి కాలం ఆడలేదుగనుక ఆట డ్రా అయిందని ప్రకటింపజేయించి మళ్ళీ పూర్తి కాలం ఆడించాలని, అప్పుడు ఆంధ్ర జట్టు గెలుస్తుందని ప్రేక్షకుల దురాలోచన. అంతటితో పోకకిలకిలా నుండి వచ్చి ఆటల నిర్వహణకు సాయపడుతున్న రెఫరీ, లైన్స్‌మెన్ (గీతల పరిశీలకుడు) లపై దౌర్జన్యంగా చేయిచేసుకొనడానికి కూడా ప్రేక్షకులు వెనకలేదు.

విశ్వవిద్యాలయాధికార్ల సముచిత నిర్ణయం

ఎవరు గెలిచారు అనే మీమాంస కొద్దిరోజులవరకు అందరినీ బాధించింది. కాని చివరకు ఆంధ్రజట్టును ఉపసంహరించుకొంటున్నట్లు, మైసూరు జట్టుకే విజేతగాను ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారులు ప్రకటించి క్రీడాకారులకేగాక, క్రీడాభిలాషులకూ ఆనందాన్ని కలిగించారు ఆ విధంగా ఆంధ్రుల గౌరవ మర్యాదలనుకూడ పొరుగు రాష్ట్రాలవారుమధ్యశాపాడారని చెప్పాచ్చు.

ఆటల నూతాలను తూచా. తప్పకుండా అనుసరించాలంటే తిరిగి రెండు జట్టులను ఆడించడమే సరైన పద్ధతి అవుతుంది.

కాని అక్రమంగా ప్రేక్షకులు కలుగజేసుకొన్న ఈ జోక్యానికి సరైన గుణపాఠం చెప్పకపోతే ఇలాంటి దుష్టసంప్రదాయాలే ఒరవడి అయ్యే ప్రమాదం ఉన్నది

ఎందువల్లనంటే ఆట ముగియకముందే జోక్యం కలిగించుకొని తమ జట్టుకనుకూలంగా జోక్యం కలిగించుకొనడం ఆ ప్రేక్షకులకది మొదటిసారి కాదు. బరోడా విశ్వవిద్యాలయ జట్టుపై ఆంధ్ర జట్టు ఆడే పోటీల్లో అంతకు ముందు ఆడుతున్నప్పుడు కూడ ప్రేక్షకులు అలాగే ఆట ముగిసే సమయానికి ఐదు నిముషాలముందు ప్రేక్షకులంతా ఆటస్థలంలోకి వెళ్ళిపోయి ఆట సాగనివ్వకుండా చేశా. అప్పటికి ఆంధ్రజట్టు ఎక్కువ గోల్స్ కొట్టింది. ఆ ఐదు నిముషాల్లో బరోడా జట్టు పుంజుకొని తిప్పి కొడుతుందేమోనన్న భయంతో గానివ్వండి, లేదా తమ జట్టు గెలుస్తున్నారన్న ఒళ్ళు తెలియని సంతోషంలో గానివ్వండి ప్రేక్షకులు ఆపని చేశారు. ఏమైనా ఆట మధ్యలో ప్రేక్షకులు జోక్యం చేసుకొని వేరొక జట్టుకు అన్యాయం చేయడం తగనిపని. 'తోటకూరకాడ దొంగతనం చేసినా కాడే మందలించివున్నట్లయితే', తనకు మారుగజదొంగగా తయారుకావడానికి వీల్లేకుండా తలిదండ్రులు చేసినట్లే, బరోడా జట్టుపై ఆడుతున్నప్పటి దర్యాకే ప్రేక్షకులను మందలించడమో, అలాంటి పనిచేస్తే, ఎవరికనుకూలముగా నయితే చేశారో ఆ జట్టు ఓడిపోయినట్లు ప్రకటించుతామని నిర్వాహకులు హెచ్చరించి వున్నట్లయితే, తుది పోటీ వాడు ప్రేక్షకులు ఈ పనికి దిగివుండేవారు కాదేమో



వాల్తేర్‌లో జరిగిన అంతర్విశ్వ విద్యాలయ రక్షణమండల ఫుట్‌బాల్ పోటీల్లో ఉస్మానియా, మైసూరు, జట్టులు ఆడుతున్న దృశ్యం

కీలుబొమ్మ రాజ్యంలో ....

అమెరికా కీలుబొమ్మ దినదియమ్ ప్రభుత్వ హయాంలో దక్షిణ వియత్నాం అనేక రంగాల్లో వెనుకబడిపోతున్నదనే విషయం [illegible] ఎలా అభివృద్ధి సాధించలేక పోతున్నదో దిగువ వాస్తవాన్నిబట్టి అర్థమౌతున్నది

క్లాసు రూములు (తరగతి గదులు) లేని కారణంగా 1960 లో పాఠశాలలకు వెళ్ళవలసిన 24 లక్షలమంది పిల్లల్లో 17 లక్షలమంది వెళ్ళలేదని అదేశ రాజధాని సైగాన్ నుండి వెలువడే పత్రిక ప్రకటించింది

గోరఖ్ పూర్ విద్యార్థిప్రదర్శకులపై పోలీసులు జరిపినహింసాకాండ

ఆదినుండీ వారిదే దురుసుతనం

గోరఖ్‌పూర్ విద్యార్థి ప్రదర్శకులపైన అక్టోబరు 20 వ తేదీన పోలీసులు జరిపిన కాల్పులు రాష్ట్ర ప్రజలందరినీ కలవరపరిచాయి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పోలీసుల పరిపాలన నిజస్వరూప మేమిటో రాష్ట్ర ప్రజలకు మరోసారి బట్టబయలైంది. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను పరిశీలించితే మొదటినుండీ పోలీసుల పవర్తన ఎలా అనర్థదాయకంగా ఉందో అర్థమౌతుంది.

అక్టోబరు 19 వ తేదీ రాత్రి 9 గంటలకు గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య అగర్వాల్ కాయిలో వెళ్లుతుండగా ఆలీనగర్ క్రాసింగువద్ద నలుగురు పోలీసులు తమ సైకిళ్ళను దారికడ్డంగా ఉంచి నిలుచున్నారు. పోలీసులు సారాతాగివున్నారనికూడా అంటున్నారు. సైకిళ్ళను దారికడ్డం తీయవలసిందిగా డ్రైవరు కోరగా తిడుతూ డ్రైవరువైకి పోలీసులు దౌర్జన్యానికి దిగారు. శ్రీ అగర్వాల్ వారించితే ఆయన్నుకూడ కారులోనుండి బయటకులాగి విచక్షణతో కొట్టారు. కారులో ఉన్న అగర్వాల్ సోదరుడికూడ అదేపని జరిగింది. అంతలో మరికొందరు జోక్యంచేసుకొని పరిస్థితి సదుపులో పెట్టారు.

విద్యార్థుల ఆగ్రహం

ఈ వార్త విన్న పౌరులు చాల ఆగ్రహావేశాలు పొందారు. అప్పటికప్పుడు అనుకోకుండా పోగైన రెండు వందలమంది విద్యార్థులు ఆ రాత్రే నిరసన ప్రదర్శనకూడ జరిపారు.

మరునాడు కళాశాలల, పాఠశాలల విద్యార్థులంతా పోలీసుల ప్రవర్తనకు నిరసనగా సమ్మె చేశారు. వైస్ ఛాన్సలర్ అనుమతితో విశ్వవిద్యాలయ ఆవరణలో విద్యార్థులు సభజరిపారు. అధ్యాపకులు కూడ పాల్గొన్న ఆ సభ పోలీసులపై చర్యతీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది.

వైస్ ఛాన్సలర్ ద్వారా జిల్లా మేజస్ట్రీటునుండి అనుమతి పొందిన తర్వాత మూడు, వాలుగు వేలమందితో నగరంలో శాంతియుత ఊరేగింపు ప్రారంభమైంది. ఊరేగింపు సాగిపోయే కొలదీ నగరంలోని వేలాది విద్యార్థులు, అధ్యాపకులు ఊరేగింపులో చేరారు. [illegible] జిల్లా అధికారులను, పోలీసు అధికార్లను కలుసుకునేందుకై 25 వేల మందితో కూడిన ఈఊరేగింపు బయల్దేరి సమీపానికి వెళ్ళుతుండగా పోలీసులు అడ్డగించారు. అక్కడే ఉన్న జిల్లా మేజిస్ట్రేటు వెంటనే వైస్ ఛాన్సలర్‌కు ఫోను చేశారు. వైస్ ఛాన్సలర్ వచ్చిన తర్వాత ఊరేగింపు సాగిపోవడానికి అనుమతి ఇచ్చారు.

ఊరేగింపు 20, 25 గజాలు ముందుకు పాగిందో లేదో పోలీసులు ఈసారి కవ్వింపుతత్వంతో అడ్డుపడ్డారు. ఏదోక విధంగా గల్లంతు లేవదీయాలని పోలీసులు ఎదురుచూస్తున్నట్లున్నారు. ఈ సమయంలో పోలీసులపైకి ప్రదర్శకుల్లో నుండి ఎవరో ఒకరాయి విసిరి వేశారట విసిరారో లేదోకూడ ఖచ్చితంగా తెలియదు. దాంతో ముందు హెచ్చరిక కూడాచేయకుండా జన సమూహంపైన పోలీసులు విరుచుకుపడ్డారట.

పోలీసుల దౌర్జన్యకాండ

పోలీసుల దౌర్జన్యానికి వందలకొలది ప్రజలు రోడ్డుమీద పడిపోవడంచూసి విద్యార్థులు కూడా రెచ్చిపోయారు అక్కడదారికినిరాళ్ళతో ప్రతీకారచర్యకు కొందరు తలపడ్డారు. అదే సమయంలో వేరొక వైపునుండి ప్రదర్శకులపైన పి. ఏ. సి. దళం దాడి చేయడం ప్రారంభించడంతో గందరగోళం వ్యాపించిపోయింది. ఆ విధంగా పోలీసులు లాఠీఛార్జీ చేయడం కతంలో తా మెన్నడూ చూడలేదని గోరఖ్‌పూర్‌లోని వయోవృద్ధులు చెబుతున్నారు.

ప్రదర్శకులకు రక్షణ లేకుండా పోయింది. చివరకు పారిపోవడానికి కూడా అవకాశమివ్వలేదు. అన్ని రోడ్లకు, దారులకు పోలీసులు అడ్డం నిలబడున్నారు. తలుపులు బద్దలుగొట్టి కూడ లోపలికి వెళ్ళి నగర ప్రజలను కొట్టారు.

అదేసమయంలో పోలీసులు కాల్పులు కూడ సాగించారు. ఇద్దరు విద్యార్థులు, మరో పదేండ్ల బాలుడు, వేరొక రిక్షా కార్మికుడు - మొత్తం నలుగురు మరణించారు. ఇద్దరే మరణించారని అధికార్ల వాదన.

ఆసుపత్రిలో దాడి

వందలకొలది ప్రజలు గాయపడారు వందమందికి పైగా ఆసుపత్రిలో చేరారు. వీధుల్లో చేసిన క్రూరకృత్యం చాలదా అన్నట్లు ఆసుపత్రిలోకి కూడ వెళ్ళి విద్యార్థులు, తదితరులపైనా పోలీసులు దాడిచేశారు. ఆసుపత్రి వార్డులు, రోగుల గదులు దౌర్జన్యకాండ దృశ్యాలుగాతయారయ్యాయి.

విద్యార్థి ఫెడరేషన్ నాయకునికి ప్రమాదం

విద్యార్థి నాయకులపైన, అధ్యాపక ప్రముఖులపైన వారు శత్రుత్వం చూపించి దౌర్జన్యకాండ సాగించినట్లు తెలుస్తున్నది సోషియాలజీ ఆచార్యునికి తలపగిలింది. విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి ప్రమాదకర పరిస్థితులలో ఆసుపత్రిలో ఉన్నారు. నగర విద్యార్థుల్లో పేరు వహించిన మరో విద్యార్థి నాయకుడు శ్రీ దీపేశ్ శ్రీ వాత్సవాను ఆఫీసర్లే కొట్టారట

పోలీసుల అమానుష ప్రవర్తనకు విస్మయపోయిన నగర ప్రజలు 21 వ తేదీన తమ నిరసనను వ్యక్తపరచేందుకు సంపూర్ణ హర్తాల్ జరిపారు.

పోలీసు కాల్పులపై దర్యాప్తు జరపవలసిందిగా న్యాయయూర్తి శ్రీ ముఖర్జీని ప్రభుత్వం నియమించిందంటే ప్రజలెంతగా నిరుత్సాహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

—రమేశ్ సిన్హా

బీదలకు అన్నదానం

పసలపూడి, అక్టోబరు 31

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా పసలపూడి గ్రామ కాపుర్తులు శ్రీ కరి చంద్రారెడ్డిగారు వర్షాకాలములో పనులలేని సమయమందు నిరుపేదలకు అక్టోబరు 1 లగాయితు 15 వ తేదీ వరకు 15 రోజులు రోజుకు ఒకపూట వంతున సుమారు వందమందికి అంబలి పోయించినారు.

మంగళగిరి బ్లాక్ యువజన సమావేశం

మంగళగిరి, అక్టోబరు 31

మంగళగిరి బ్లాకు యువజన కార్యవర్గ సమావేశం ఈనెల 21 వ తేదీ మంగళగిరిలో శ్రీ షేక్ మస్తానుగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా యువజన సంఘం తరపున శ్రీ చిగురుపాటి రయ్య, శ్రీ వానిరెడ్డి సాంబశివరావు గార్లు హాజరైనారు.

గ్రామ యువజన సంఘం ఆఫీసులు లేనిచోట్ల తప్పక ఆఫీసులు ఏర్పాటు చేసికొనాలని, మంగళగిరిలోనున్న నాలుగు నాట్య దళాలను కదిలించాలని, అన్ని గ్రామాలనుండి డిసెంబరు ఆఖరుకు 1500 యువజన సంఘ సభ్యత్వం పూర్తిచేసి, డిసెంబరు ఆఖరు వారంలో మంగళగిరిలో బ్లాకు యువజన సంఘ మహాసభ జరపాలని నిర్ణయించారు.

యువజన పత్రికకు విరివిగా చందాదార్లను చేర్పించాలని గ్రామాలవారిగా నిర్ణయించుకున్నారు.

భారత సరిహద్దులో చైనా దురాక్రమణ చర్యను ఖండించారు.

ఖమ్మం, అక్టోబరు 31

ఖమ్మంజిల్లావైరా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఈనెల 8 వ తేదీన శ్రీ బోడా లాల్ సింగ్ అనే 60 సంవత్సరాల వృద్ధుని పట్టుకొని కొట్టాడు. పోలీసు స్టేషన్ ముందు నిలబడమేతో వృద్ధుడు చేసిన పేరు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా మానికొండ గ్రామపంచాయతీ తాలూకు యీ దిగువ సుదహరించిన పనులు చేయుటకుగాను సీలుచేయబడిన టెండర్లు మానికొండ పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసుగారికిగాని, వారి అధికారం పొందిన వారికిగాని ది 10-11-1962 వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు దాఖలు చేసుకొనవచ్చును. టెండర్లు అదే రోజు సాయంత్రం 4-30 నిముషములకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరును ఆమోదించుటకుగాని లేక నిరాకరించుటకుగాని పంచాయితీ హక్కు కలిగి యుండును. వివరములు పొందకోరువారు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. కోరబడిన పనులకు డిపాజిట్లు చెల్లించని టెండరుదార్ల తాలూకు టెండర్లు పరిశీలింపబడవు.

పని వివరములు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్ చేయు మొత్తం
	రు.	రు.
కంపోస్టు పిట్సు త్రవ్వుట	210/-	10/-
అంకయ్యగారి బావినుండి లూయీజ్ ఇంటివరకు రబ్బీషు వేయుట	180/-	5/-
జోసప్ రోడ్డునకు రబ్బీషువేయుట	340/-	20/-
రాయప్ప రోడ్డునకు రబ్బీషు వేయుట	840/-	20/-
మరియమ్మ రోడ్డునకు రబ్బీషు వేయుట	360/-	20/-
మూలాసాహెబ్ గారి రోడ్డునకు రబ్బీషు వేయుట	280/-	15/-
మన్నంవారి రోడ్డునకు రబ్బీషు వేయుట	650/-	35/-
యడ్లపల్లివారి రోడ్డునకు రబ్బీషు వేయుట	600/-	30/-
బందిలదొడ్డి రోడ్డునకు రబ్బీషు వేయుట	1100/-	55/-
యూబ్బూరువారి రోడ్డునకు రబ్బీషు వేయుట	700/-	35/-
బుచయ్యా రోడ్డునకు రబ్బీషు వేయుట	600/-	30/-
ఆర్. సి. పి. పైపులు ప్లాయిచేయుట - మైలువారీగా కేట్లలో		25/-

— కార్యనిర్వాహకోద్యోగి.
మానికొండ పంచాయితీ, 30-10-62

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ
ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

ఈ క్రింద సుదహరింపబడిన పనులకుసీలువేసిన టెండర్లు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, సీలేరు విశాఖపట్నం జిల్లా వారికి 22-11-62 తుధ్యాహ్నము 3 గంటల వరకు పంపవచ్చును. టెండర్లు గ్రూపులో సుదహరించిన ఒకదానికి గాని, లేక అన్నిటికిగాని, పంపవచ్చును. గ్రూపు నెంబరు స్పష్టముగా టెండరు కవరుమీద మరియు, టెండర్ల జేపరుమీద కూడ తెలియపర్చవలయును.

క్రమసంఖ్య	గ్రూపు	పనియొక్క వివరం	ఎస్టిమేటు మొత్తము	ధరావతు సొమ్ము	టెండరు పెట్టుఖరీదు
			రు.	రు.	రు.
1.	(ఎ)	ఎరక్టరుల వసతిగృహములు (టెంపరరీ) 3 నెంబర్లు	24,000/-	600/-	5-10 న.పైసా
2.	(బి)	డిటో	24,000/-	600/-	5-10 న.పైసా
3.	(సి)	డిటో	24,000/-	600/-	5-10 న.పైసా
4.	(డి)	డిటో	24,000/-	600/-	5-10 న.పైసా
5.	(ఇ)	డిటో ఒక ఎరక్టరు వసతి గృహమునకు	12,000/-	300/-	5-10 న.పైసా
6.	'ఇ'	టైపు టెంపరరీ గృహములు 2 బ్లాకులు	28,400/-	710/-	5-10 న.పైసా

పై సుదహరింపబడిన పనులు సీలేరు ఆనకట్టవద్ద జరుగును. సదరు ఆనకట్ట విశాఖజిల్లా, నర్సీపట్టణము రోడ్డు రైల్వేస్టేషనునుండి సుమారు 100 మైళ్లు కలదు.

టెండరు పెట్టదలచువారు పై సుదహరింపబడిన ధరావతు సొమ్ము "Revenue Deposits to the credit of the Superintending Engineer, Sileru, H E Scheme ఖాతాలో జమకట్టవలెను. నిర్ణయింపబడిన టెండరుదారుడు టెండరు మొత్తము పై 5% సొమ్ము వందలోగడ ధరావత్తు సొమ్ము పోను మిగిలినసొమ్ము ఎగ్రిమెంటుకు పూర్వము కట్టవలెను.

ఏ టెండరు దాఖలైనను G O. M S 3094 P. W. D. Date 25-11-57 కనుసరించి ఛీఫ్ ఇంజనీరు ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు వారి ఖాతాలో రూ. 50,000/- డిపాజిట్లు చేసినచో సదరు టెండరుదారుడు టెండరు ధరావతుకింద 1% శాతము మాత్రము కట్టిన చాలును.

టెండరు సెట్లు ఖరీదు ప్రభుత్వ బ్యాంకులలోగాని, సబ్ ట్రెజరీలలోగాని లేక యీ ఆఫీసు నందుగాని యీ క్రింది ఖాతాలో జమకట్టవలెను.

"P. W III Remittances - receipts on account of Superintending Engineer, Sileru, H E Scheme, Vizag Dt,.

టెండరు సెట్లు ఖరీదు ఏపరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు సెట్లు 6-11-62 నుండి యీ ఆఫీసునుండిగాని, విశాఖపట్నము బ్రాంచి ఆఫీసునుండిగాని ఛీఫ్ ఇంజనీరు, ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు, బైరతాబాదు, హైద్రాబాదునుండిగాని పొందవచ్చును.

ఏ ఇతర వివరములు తెలుసుకొనదలచినను యీ ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం.) కు. రామబ్రహ్మం,
సూపరింటెండింగు ఇంజనీరు, ఎగువసీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

TELEGRAMS
SEELENGER { CHINTAPALLI
VISAKHAPATNAM

చర్చావేదిక:

8 వ తరగతి వరకు మాతృభాషేనేర్పాలి

ఆతర్వాత అభిమాన భాషగా విదేశీభాషలు ప్రవేశపెట్టడం భావ్యం

మూడవ తరగతి బిడ్డ వయస్సు సుమారుగా 8-9 సంవత్సరముల మధ్య ఉంటుంది. ప్రస్తుత పు మూడవ తరగతి విద్యా ప్రణాళిక (సెలబస్) ననుసరించి, విద్యార్థి మాతృభాషలో 900 లు కొత్త మాటలను, వాటి అర్థాన్ని తెలుసుకొని ఉండాలి అంతేగాక, సాంఘిక, సామాన్యశాస్త్రములలో ప్రాథమిక పరిజ్ఞానంపొందాలి గణితములో, నాలుగు సామాన్య సూత్రములపై, హిందూ సంఖ్యామానములో మూడు స్థానములవరకు (వందలు స్థానమను) లెక్కలు చేయగలిగి ఉండాలి అంతేగాక కొత్త మెట్రిక్, ధైర్యము, తూకా, కొలమానములు యీ తరగతిలో ప్రవేశపెడతారు. ఇది ఆ తరగతి విద్యార్థికి తల మునిగిన విద్యా ప్రణాళిక. దీనికితోడు, పరాయి భాష అయిన ఇంగ్లీషు ప్రారంభించితే ఆచరణలో సత్ఫలితాలుండవు.

30 సంవత్సరాలకు పూర్వము ఇంగ్లీషువారు పరిపాలించే రోజుల్లో ఇంత విద్యా ప్రణాళిక ఆ తరగతికి లేదు ప్రాథమిక పాఠశాలల్లో వ్రాయుట, చదువుట, గణితము, కొద్దిపాటి ప్రాంతీయ లోకజ్ఞాన విషయములు మాత్రము బోధించాలని సెలబస్ ఉండేది.

ప్రాథమిక పాఠశాలల్లో ఆనాడు కూడా ఇంగ్లీషు బోధనలేదు. మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో 4 వ తరగతిలో ఇంగ్లీషు ప్రారంభించేవారు

అందువల్ల ఇంగ్లీషు ఎంత గొప్ప భాష అయినా దీనిని అభిమాన భాషగా నేర్చాలేగాని, మాతృభాషతో సమానంగా నేర్చుకొన వలసిన అవసరము ఏ మాత్రమూ లేదు.

మాతృభాషనే సరిగా అర్థము చేసుకొనలేని, మూడవ తరగతి పసిపిల్లల నెత్తిన ఇంగ్లీషు భాషనుద్ది, విద్యలో ఘనమైన మార్పులు తెస్తామనుకొనే కన్న, పాశ్చాత్య దేశాలలోవలె, 8 వ తరగతివరకు, మాతృభాషను, విజ్ఞాన విషయాలకు ప్రాధాన్యత యిచ్చి, అక్కడనుండి విదేశ భాషలను అభిమాన భాషగా ప్రవేశపెడితే ఎంతైనా మెచ్చదగిన విషయం.

—బి యస్ జి, చినఅమిరం.

♦ ♦ ♦

ఒకవైపు ఆంగ్ల భాషకున్న ప్రాముఖ్యాన్ని ప్రాంతీయ భాషల కివ్వాలని, ఎంత త్వరలో సాధ్యమైతే అంత త్వరలో ఆమార్పు జరగాలనిచెబుతున్న ఈనాడు, మూడు నాలుగు సంవత్సరాల కాలంలోనే ఉన్నత విద్య ప్రాంతీయ భాషల్లో జరగనున్నప్పుడు, ఇప్పుడిప్పుడే విద్యార్థి దశలోకి కాలు పెడుతున్న పసిపిల్లలపై ఆంగ్లభాషను బలవంతంగా రుద్దవలసిన అవసరమేమిటి? వారు ఉన్నతవిద్యకై కళాశాలల్లో ప్రవేశించేనాటికి ఆ భాష అవసరమే వుండదు. అంటే వారు కళాశాలల్లో ప్రవేశించటానికి దాదాపు 10 సంవత్సరాల కాలవ్యవధి వుంది. అప్పుడు బోధనా భాషగా ప్రాంతీయభాషలేవుంటాయి గనుక ప్రత్యేక శ్రద్ధతో మూడవతరగతి నుండి ఆంగ్లభాషను బోధించవలసిన అవసరమేమిటో అర్థంకాకుండావుంది! అంటే ఆంగ్లభాష అనాటికి పూర్తిగా తొలగిపోతుందని కాదు అప్పుడది బోధనభాషగా కాకుండా ఒక పాఠ్యాంశంగానే వుంటుంది. పోతే భవిష్యత్తులో ఆంగ్లభాషలో విద్యాబోధన కావాలనేవారు ఏకొద్దిమందైనా వుంటే అలాంటి వారికి ప్రత్యేక అవకాశం కలిగించవచ్చు.

ఈ భావను మూడవ తరగతినుండి బోధించుట మన ఆశయానికి విరుద్ధమని కాదు కాని భాష అంటే ఏమిటో తెలియని పసివాళ్ళపై, మాతృభాషలోనే అక్షరాలు దిద్దుకు నేవారిపై, వరుసగా ప్రాంతీయ భాష (తెలుగు), జాతీయ భాష (హిందీ), ఆంగ్లభాషలను నేర్చుకోవాలంటే వారికి తలమించినభారంగా వుంటుంది. తల్లి ఉగ్గుపాలతో మొదలెట్టిన మాతృ భాషను అర్థం చేసుకోవాలంటేనే లిబ్బిబ్బయ్యేవారికి ఈ మూడింటిని ఎలా అర్థం చేసుకోగలుగు? అంతేకాకుండా మన పాఠశాలల స్థితిగతులు అధ్వాన్నంగా వున్నాయి సంవత్సరానికి వాస్తవంగా పాఠశాలలో పాఠాలు బోధించే రోజులు 100 నుండి 125 లోపు వుంటాయి. అందులో పంతుళ్లులేరని, పార్వపు స్థలాలులేవని, రెండూవుంటే తగిన వసతిలేక పాఠశాలలు మూసివేసి, అన్నీ సరిగ్గావుంటే అధ్యాపకులకు అధికారులు అనాలోచితంగా చేసే బదిలీలవల్ల అసలు పాఠాలుమీద శ్రద్ధ చూపకపోవటం చూస్తున్నాము ఈ విధంగా ఒడిదుడుకులతో కొనసాగుతున్న ప్రాథమిక విద్య లో ఆంగ్లభాషను ప్రవేశపెట్టుటవల్ల అది అనర్థానికే దారితీస్తుంది. ఈ మూడు భాషల బోధనకుతోడు శాస్త్రీయ, భౌగోళిక, చారిత్రక, లెక్కలు మొదలైన ప్రాథమిక విజ్ఞాన విషయాలు బోధించుట జరుగుతుంది. అందువల్ల విద్యార్థులపై భారంపడటమేగాక, అధ్యాపకులు ప్రధానంగా భాషలకే ప్రాముఖ్యత నిస్తారు. తత్ఫలితంగా విద్యార్థులకు విషయ పరిజ్ఞానానికి బదులు భాషజ్ఞానమే మిగిలే ప్రమాదముంది.

—జయ,
నారీసుధాకర్ సొసైటీ, హైద్రాబాద్.

తీసివేయాలన్నా పోదా?

నేటి ప్రపంచంలో ఇంగ్లీషు అంతర్జాతీయ భాషగా వ్యవహరింపబడుతున్నది. ప్రపంచ సారస్వతమంతా కూడా ఇంగ్లీషులో నేవున్నది. అటువంటి భాషనే తీసివేయాలనడం చాలా అసమంజసం. మనం తీసివేయాలన్నా తీసివేయలేనంత బంధం ఏర్పరుచుకుంది.

అటువంటి భాషను మూడవ తరగతి నుండే, అంటే విద్యార్థులు అ, ఆ లు నేర్చుకుని అప్పుడప్పుడే తెలుగు భాషలోనికి ప్రవేశించేదశలో ఒకభాగంగా ప్రవేశపెడతామనే పని చాల సంతోషించదగ్గ విషయం మొట్టమొదటినుండి నేర్చుకునివుంటే పెద్దతరగతులలో బోధనాభాష ఇంగ్లీషే కాబట్టి విద్యార్థులు పెద్దగా శ్రమపడాల్సిన అవసరం వుండదు.

మన నాన్నలు చదివిన నాటి విద్యా ప్రమాణం యిప్పుడు లేదంటే కారణం? అప్పటి విద్యావిధానం వేరు. ఇప్పటి వలె అప్పటి విద్యార్థులు అన్నిరంగాలలోను పోట్లాడేవారు కాదు. బహుశా వారికి అవకాశాలు కూడా వుండేవి కావేమో ఇప్పటి విద్యార్థులు కేవలం విజ్ఞాన సముపార్జనమే కాకుండా, జీవితాలు మారి భవిష్యత్తుగురించి పాటుపడుతూ అన్నిరంగములకూ జేయూత నిస్తున్నారు.

—కానూరు వెంకట రమణారావు
ఏలూరు

విద్యార్థి నాయకులకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి గారు విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఈ నెల 3 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడలో జరుగుతుంది. కనుక జిల్లా కమిటీ కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, తాలూకా కమిటీ కార్యదర్శులు, తాలూకా కమిటీ సభ్యులు, కాలేజీ యూనియన్ కార్యదర్శులు, కాలేజీ యూనియన్ సభ్యులు, పాఠశాల విద్యార్థి సంఘాల కార్యదర్శులు, పాఠశాల విద్యార్థి సంఘాల సభ్యులు సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర ఆఫీసుకు నిప్పంటింపు

నాయకులపై ప్రదర్శకులమూక దౌర్జన్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 31

ఢిల్లీలోని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యాలయానికి ఒక ప్రదర్శకుల మూక నేడు నిప్పంటించింది. నిప్పంటుకొన్న తర్వాత అసఫాలీ రోడ్ పైన ఉన్న ఈ పార్టీ కార్యాలయం వద్దకు అగ్నిమాపక దళం చేరుకొన్నది.

ప్రదర్శకుల మూక నేటిరాత్రి పార్టీ కార్యాలయంలోకి దౌర్జన్యంగా జొరబడిందని ప్రత్యక్షంగా చూసినవారు చెబుతున్నారు. కార్యాలయంలోనున్న కరపత్రాలు, ఇతర కాగితాలకు కూడ నిప్పంటించారని కూడావారు చెబుతున్నారు.

ఈ ఘటన జరగటానికి ముందు కార్యాలయం యెదుట ప్రదర్శనలు చేశారు.

బిడు పేలబుండికి పైబడ్డఆప్రదర్శకులు పార్టీ కార్యాలయం తిలపులు బద్దలు గొట్టి నిప్పంటించిన తర్వాత జమిస్ట్రు పేజీడ్ ప్రాంతంలో ఉన్న ఢిల్లీపరిక్యమ్యూనిస్టు సమితి కార్యాలయంవద్దకు వెళ్ళారు. పార్టీ బోర్డును కిందికిలాగి ధ్వంసంచేశారు. 'చైనా ఏజంట్లుముర్దాబాద్' అంటూ నినాదాలిచ్చారు.

పార్టీ కేంద్ర కార్యాలయంలోని గ్రంథాలయం గదికి, పార్టీ జాయకులు నివసించే రెండో అంతస్తుకు ప్రదర్శకులు నిప్పంటించారు.

ఈ దుశ్చర్య జరిగినప్పుడు జాతీయ సమితి సమావేశానికైవచ్చిన ఎనిమిది మంది సభ్యులు రెండో అంతస్తులో ఉన్నారు. దట్టమైన పొగనుండి వారు బయటికి రావలసి వచ్చింది.

వారిలో మజ్రాజరాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. వెంకటరామన్, శ్రీ కె. టి. కె. తంగమణి గాన్లుకూడా ఉన్నారు.

తమను రోడ్డుమీదికి ప్రదర్శకులు తరిమివేశారని వారు చెప్పారు.

ఢిల్లీ రాష్ట్రపు పెండిన కార్యకర్త లిదుర్భరికి తలిపైన గాయాలు తగిలాయి.

కేంద్ర కార్యాలయానికి నిప్పంటించి వస్తాడు కొందరు పార్టీ సభ్యులు పొగను చీల్చుకొంటూ భవనం బాల్కనీ వద్దకు పరుగెత్తుకొని వెళ్ళి సహాయం కొరకు అర్థించారు. వారి కింద నున్న గుంపు వారిని గలిపివేసింది.

ఈ సమయంలో కొందరు ప్రదర్శకులు కరపత్రాలను, ఇతర సాహిత్యాన్ని పార్టీ కెండాలను బయటికి తీసి భవనం యెదుట నిప్పంటించారు.

తగులబడుతున్న కాగితాలతోను, ఇతర సామాన్లతోను భవనం కెలంగుతున్నదని పి. టి. ఐ. విలేకరి తెలియజేస్తున్నాడు.

మంటల నార్పడానికి అగ్నిమాపక కళాళికి 20 నిముషాలకాలం పట్టింది.

ప్రదర్శకులు ఈ దుశ్చర్య చేయడానికి అంతకుముందు జరిగిన బహిరంగసభవద్దనుండి వచ్చారు. ఆ బహిరంగసభ వివిధపార్టీల ఆధ్వర్యాన ఏర్పాటైంది. ఆ సభలో చైనాను, భారత కమ్యూనిస్టుపార్టీనిఖండించుతూ కక్షలు ప్రసంగించారు.

పార్టీ కార్యాలయాలవద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జాతీయ సమితి సమావేశ మారంభమైన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్ ఇంటివద్ద కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటైంది.

విండ్సర్ ప్లేస్‌లోనున్న పార్టీ పార్టీ మెంటరీ గ్రూపు కార్యాలయంవద్ద కూడ రక్షణ ఏర్పాట్లు చేశారు.

ప్రపంచ సమస్య

జపాన్‌ప్రధానికి వ్రాసినలేఖలో ప్రధాని నెహ్రూ వివరణ

టోక్యో, అక్టోబరు 31

భారత-చైనా సరిహద్దు సంక్షోభం ఒక్క భారతదేశానికి సంబంధించినదే గాదని, అది యావత్తు ప్రపంచానికి సంబంధించినదని భారత ప్రధాని నెహ్రూ జపాన్ ప్రధాని ఇకెడాకు వ్రాసినలేఖలో తెలియజేశారని ఇక్కడ తెలియవచ్చింది.

నేడు జపాన్ పార్లమెంటులోనున్న ప్రశ్నలకు విదేశాంగ మంత్రి సమాధానమిస్తూ, కమ్యూనిస్టు చైనాతో జపాన్‌కు దౌత్య సంబంధాలు లేవని, అందువల్ల సరిహద్దు సమస్యలో జపాన్ నుచ్చర క్రియత్వం నెరపజాలదనిచెప్పారు. ప్రధాని నెహ్రూ లేఖకు జపాన్ ప్రధాని ఇకెడా సమాధాన పత్రాన్ని తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది.

అయూబ్ ఖాన్‌కు అమెరికా లేఖ?

చైనాతో సరిహద్దు సంఘర్షణ దృష్ట్యా కాశ్మీర్ సమస్యపై పత్తిడి తగ్గించాలని

వాషింగ్టన్, నవంబరు 1

భారతదేశంపై చైనా దురాక్రమణను ఆ ఉప ఖండంలో అత్యంత విపత్కరమైన పరిణామంగా, అతి ఆరూరైన విషయంగానూ తాము పరిగణించుచున్నట్లు అమెరికా భారత పాకిస్తాన్‌లకు తెలియజేసింది. చైనాతో సరిహద్దు సంఘర్షణ దృష్ట్యా కాశ్మీరు సమస్య విషయంలో భారతదేశంపై పాకిస్తాన్ తన వొత్తిడిని తగ్గించుకుందా? అని ఒక విదేశీ అడిగిన ప్రశ్నకు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి సమాధానమిస్తూ పైవిధంగా తెలియజేశారు. ఈ ప్రశ్నకు విదేశాంగశాఖ ప్రతినిధి సూటిగా సమాధానం యివ్వలేదు. కాని "భారత - పాకిస్తాన్ దేశాలమధ్య అనేక దురదృష్టకర విభేదాలున్నాయనీ ఇంతవరకు అవి పరిష్కారంకాలేదు అన్నారు. కాని ఆ ఉప ఖండంలో చైనా దురాక్రమణ వల్ల అత్యంత విపత్కర పరిణామం కలిగిందనీ, ఇది అతిఆరూరైన విషయమనీ, అన్నారు. ఈ విషయంలో తమ వైఖరి ఏమిటో భారత-పాకిస్తాన్‌లకు తెలుపు వన్నారు.

కాశ్మీర్ ప్రాంతంలో చైనాసైన్యాలపై భారతసైన్యాలబారుగా పోరాడటానికి వీలుగా కాశ్మీర్ సమస్యనొత్తిడి తగ్గించవలసిందిగా అమెరికా ఆయూబ్‌ఖాన్‌కు ఒక ఉత్తరం ద్వారా సమాచారాలలోనూ పత్రికా సమావేశాలలోనూ పత్రికా విలేకరులపై విలేకరులు విదేశాంగశాఖ ప్రతినిధిని పైప్రశ్న అడిగారు.

ఈ జవాబుకుండి భారతదేశానికి కావలసిన ఆయుధ సామగ్రి, రవాణా సామగ్రి విమానాల ద్వారా భారతదేశానికి పంపుతామని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీపై పత్రికల కట్టుకథలు

రహస్య సర్క్యులర్ జారీచేసిందన్న అభూత కల్పనలపై కేంద్రకమిటీ ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 31

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటి ఒక రహస్య సర్క్యులరు పార్టీ యూనిట్లకు జారీచేసిందంటూ 'హిందూస్థాన్ టైమ్స్', మరికొన్ని ఢిల్లీ పత్రికలు నేటి ఉదయం ప్రచురించిన వార్తలు పూర్తిగా అసత్యంతో కూడుకొన్నవని చెబుతూ, ఇక్కడ సమావేశమైనపార్టీ జాతీయసమితి కార్యవర్గం నేడొక ప్రకటన చేసింది

భారత-చైనా సరిహద్దు తగాదాలో చైనాకానుకూలంగా సర్క్యులర్ యిచ్చినదనీ ఆ సర్క్యులర్ లో ఉన్నదని, ఆ సర్క్యులర్ ను ఈ నెల 17వ తేదీన రహస్యంగా యూనిట్లకు కేంద్రకమిటీ పంపించిందని ఆపత్రికలు తప్పు వార్తలు ప్రకటించాయి. ఈ ప్రకటనల్లోని వార్తలు కేవలం కట్టుకథలని కమిటీప్రకటన స్పష్టం చేస్తున్నది.

కేంద్రకమిటీ ఇంకా దిగువ విధంగా తెలియజేసింది:

"ఈ పత్రికలలో ఆధారమయినదైన కేంద్రకమిటీ ఎలాంటిసర్క్యులరూ జారీచేయలేదు. దేశంలో కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులన్నీ కెత్తగొట్టాలని, కేటిక్లిష్టపరిస్థితిలో జాతియ జీవనంలోని జాతి విశ్వతను విచ్ఛిన్నంచేయాలని కోరుకొనే శక్తులు ఈ వార్తలను పని గట్టుకొని సృష్టించాయి, వ్యాపింపజేశాయి. అలాంటి నీచమైన ఎత్తుగడలకు పనిచేసే వారి చర్యలకు మన్నిక నీయకలదని, క్లిష్టసమస్యలకు సర్వజన పరిష్కార మార్గాలు కావాలని కోరుకొనే వారికి, జాతిప్రయోజనాల దృష్ట్యా పనిచేసేవారికి మేము విజ్ఞప్తి చేస్తున్నాము

ఇదే సందర్భంలో కేంద్ర కార్యకర్గ జాతీయ సమితి సమావేశాలను గురించి కొందరు పత్రికా విలేకరులు పదేపదే తప్పుడు వార్తలను మేము నిరాకరించుచున్నాము అలాంటి తప్పుడువార్త 'స్టేట్స్‌మన్' పత్రిక ఢిల్లీ సంచికలో అక్టోబరు 30 న తేదీన ప్రచురితమైంది అలాంటి కట్టుకథలు, అబద్ధపు వార్తలు విని మోసపోకూడదని మిత్రులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము"

భారత్‌కి ఆయుధాల అమ్మకం గురించి కెనడా ప్రధాని

ఆటావా, అక్టోబరు 30

భారతదేశానికి కెనడా పంపగల ఆయుధాలను గురించి వివరాలను దర్శించేందుకు భారత - కెనడా నిపుణులు సమావేశం కావాలని కెనడా ప్రధాని జాన్ డీఫెన్‌బేకర్ నేడు కెనడా పార్లమెంటులో ప్రసంగిస్తూ తెలిపారు.

సరిహద్దుపోరు తక్షణం ఆగాలని సింహళ పత్రిక

కొలంబో, అక్టోబరు 31

చర్చలకు ప్రాతిపదికగా సెప్టెంబరు తేదీ నాటి స్థానానికి చైనా సైనికులు వెళ్ళిపోవాలన్న భారత ప్రభుత్వ సూచనకు సింహళంలో మానుభూతి ఉంటుందని ఇక్కడనుండి వెలువడే 'టైమ్స్ ఆఫ్ సీలోన్' పత్రిక సంపాదకీయంలో రాసింది.

పోరు విరమణకు, సంభాషణల ప్రారంభానికి ఏదో ఒక మార్గంకనిపెట్టాలని పత్రిక రాసింది.

"ఐరాస మధ్య వర్తిత్వం నెరపడం సాధ్యంకాదు కనీసం యుద్ధవిరమణ కైనా తటస్థదేశాలు కృషి చేస్తాయని ఆశిస్తున్నాము

మానవ విధ్వంసం కెంటికి ఆగిపోవడం అవసరం. ఒప్పందం కుదరటానికి ఆ తర్వాత సంప్రతింపులు చాలకాలం పట్టినా ఫరవాలేదు," అని పత్రిక చెప్పింది.

కొత్తగూడెం, అక్టోబరు 30

కొత్తగూడెంలో సింగరేణి బొగ్గు గనుల మేనేజమెంటు, కార్మికుల ప్రతినిధులతో లిసి రక్షణనిధికి విరాళాలు సేకరించేందుకు ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ఇంకా స్థానికంగా ఇలాంటి సంఘాలు మరికొన్ని ఏర్పాటయినాయి. నవంబరు 14 నాటికి ఒక లక్ష రూపాయలు ప్రోగు చేసి నిధికి సమర్పించాలని నిర్ణయించారు.

పశ్చిమ రాజ్యాల సలహాకు పాకిస్తాన్ తిరస్కృతి

కాశ్మీరును ఐరాస సైన్యాలకు అప్పగిస్తేనే భారత్‌తో వైరం మానగలమని అయూబ్

కరాచి, అక్టోబరు 31

చైనాతో నేడు పోరాడవలసిన పరిస్థితులలో భారతదేశాన్ని ఇబ్బంది పెట్టనని బ్రిటన్, అమెరికాలకు హామీ ఇవ్వడానికి పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ నిరాకరించాడు

పాకిస్తాన్‌నుండి ఈ విషయంలో ఒక రకమైన "పెద్దమనిషి" ఒడంబడిక సంపాదించాలని బ్రిటన్, అమెరికాలు చేసిన ప్రయత్నాలు పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకున్న దృఢనిర్ణయం మూలంగా ఫలించలేదని లండన్ విలేకరులు పంపించిన వార్తలను నేడు పాకిస్తాన్ పత్రికలు ప్రకటించాయి.

పాకిస్తాన్‌తో ఆ రకమైన ఒడంబడిక జరిగితే పాకిస్తాన్ సరిహద్దులో నేడు వుండబడిన సుమారు అయిదు లక్షల భారతీయ సైనికులను చైనా సరిహద్దులకు తరలింపడానికి వీలుపడుతుంది.

కాశ్మీరు సమస్యపై, తూర్పు సమస్యలపై పాకిస్తాన్‌తో చర్చలు, తగాదాలను భారతదేశం 'శాంతి యుతంగానూ, న్యాయసమ్మతంగానూ" పరిష్కరించుకోగలదని భారతదేశం హామీ యివ్వనిదే పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనను తాను అంగీకరించేది లేదని పాకిస్తాన్ ప్రభుత్వం ఖండితంగా చెప్పిందంట.

కాశ్మీరును ఇప్పుడే ఐరాస సైన్యాలకు అప్పగించడానికి భారతదేశం అంగీకరించితే అప్పుడు పాకిస్తాన్ "నిర్వివాద ప్రకటన"ను చేయడానికి, సరిహద్దు ప్రాంతంలో వున్న తన సైనికులను ఉపసంహరించడానికి పాకిస్తాన్ ఆలోచించగలదని, లండన్ లోని పాకిస్తాన్ హైకమీషనర్ బ్రిటిష్ మంత్రివర్గానికి తెలియజేశారంట. ఈ ప్రతిపాదన ఆయూబ్‌ఖాన్ ఆజ్ఞల మేరకు చేసే బ్రిటిష్ ప్రభుత్వానికి పాక్ దౌత్య ప్రతినిధి తెలియజేస్తోంది.

అమెరికా ఆయుధాలు

భారతదేశానికి త్వరలో రాక

వాషింగ్టన్, అక్టోబరు 31

చైనాకు వ్యతిరేకంగా భారతదేశానికి కాల్బలాలు ప్రయోగించే మెరుపు ఆయుధాలతో సహా అత్యవసరమైన సైనిక పరికరాలు పంపడం అమెరికా త్వరలో ప్రారంభించు తుందని ఆ దేశ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

అయూబ్ ఖాన్‌కు అమెరికా లేఖ?

చైనాతో సరిహద్దు సంఘర్షణ దృష్ట్యా కాశ్మీర్ సమస్యపై పత్తిడి తగ్గించాలని

వాషింగ్టన్, నవంబరు 1

భారతదేశంపై చైనా దురాక్రమణను ఆ ఉప ఖండంలో అత్యంత విపత్కరమైన పరిణామంగా, అతి ఆరూరైన విషయంగానూ తాము పరిగణించుచున్నట్లు అమెరికా భారత పాకిస్తాన్‌లకు తెలియజేసింది. చైనాతో సరిహద్దు సంఘర్షణ దృష్ట్యా కాశ్మీరు సమస్య విషయంలో భారతదేశంపై పాకిస్తాన్ తన వొత్తిడిని తగ్గించుకుందా? అని ఒక విదేశీ అడిగిన ప్రశ్నకు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి సమాధానమిస్తూ పైవిధంగా తెలియజేశారు. ఈ ప్రశ్నకు విదేశాంగశాఖ ప్రతినిధి సూటిగా సమాధానం యివ్వలేదు కాని "భారత - పాకిస్తాన్ దేశాలమధ్య అనేక దురదృష్టకర విభేదాలున్నాయనీ ఇంతవరకు అవి పరిష్కారంకాలేదు అన్నారు. కాని ఆ ఉప ఖండంలో చైనా దురాక్రమణ వల్ల అత్యంత విపత్కర పరిణామం కలిగిందనీ, ఇది అతిఆరూరైన విషయమనీ, అన్నారు. ఈ విషయంలో తమ వైఖరి ఏమిటో భారత-పాకిస్తాన్‌లకు తెలుపు వన్నారు.

కాశ్మీర్ ప్రాంతంలో చైనాసైన్యాలపై భారతసైన్యాలబారుగా పోరాడటానికి వీలుగా కాశ్మీర్ సమస్యనొత్తిడి తగ్గించవలసిందిగా అమెరికా ఆయూబ్‌ఖాన్‌కు ఒక ఉత్తరం ద్వారా సమాచారాలలోనూ పత్రికా సమావేశాలలోనూ పత్రికా విలేకరులపై విలేకరులు విదేశాంగశాఖ ప్రతినిధిని పైప్రశ్న అడిగారు.

ఈ జవాబుకుండి భారతదేశానికి కావలసిన ఆయుధ సామగ్రి, రవాణా సామగ్రి విమానాల ద్వారా భారతదేశానికి పంపుతామని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు.

లడక్, నేఫాల్లో యుద్ధ పరిస్థితి

న్యూఢిల్లీ, అక్టోబరు 31

నేఫా, లడక్ రెండు ప్రాంతాల్లోనూ నిన్న పోరు పద్దు మణిగిందని భారత రక్షణశాఖ నేడు తెలియజేసింది.

రక్షణశాఖ ఇంకా దిగువ వివరాలు తెలియజేసింది:

"భారీఎత్తున శతఘ్ని కాల్పులు సాగించుతూ జాంగ్ ప్రాంతంలో గత సోమవారంనాడు భారత సైనికులు ముందుకు తోసుకొని వచ్చారు తివాంగ్‌కు తూర్పున కొద్ది మైళ్ళ దూరంలో ఉన్న ఈ శివారు ప్రాంతంలోని చైనా కేంద్రాలపైన నిన్న మళ్ళీ శతఘ్ని కాల్పులు భారత సైనికులు సాగించారు.

బర్మా సరిహద్దుకు సమీపంలోగల వాలాంగ్ పట్టణాన్ని ఉత్తర దిక్కున భారత-చైనా సైనికులమధ్య ఉదయం కొద్దిగా కాల్పులు జరిగాయి.

లడక్ ప్రాంత పరిస్థితిలో ఎలాంటి మార్పులేదని వార్తలు వచ్చాయి.

చైనీయులు ముందుకు చొచ్చుకొని రావడం ఆపబడిందని ఇప్పుడప్పుడే తీర్మానించ వీల్లేక పోయినప్పటికీ, గత ఎనిమిది రోజులుగా చైనీయులు పెద్దగా ముందుకు రాలేక పోయారు.

తివాంగ్, జాంగ్‌లలో నివసించే ప్రజల్లో జాడాపు సరంతుండి అక్కడ నుండి ఖాళీచేసి పోండిలాకు బోయ కొన్నారు."

సోవియట్ యూనియన్‌తో చేరం కుదుర్చుకొన్న సైనిక పరికరాలు,ఆయుధాలు అనుకొన్న ప్రకారం భారతదేశానికి వస్తున్నాయని రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి అన్నారు. మిగ్ విమానాలవంటి ప్రత్యేక సామగ్రికి సంబంధించిన వివరాల్లోకి తాను పోదలచుకోలేదని ఆయనచెప్పారు. చేరం కుదుర్చుకున్నది మాత్రం అనుకొన్న ప్రకారం సాగుతున్నా యన్నారు. అవిప్రధానంగా సరుకులు, పరికరాలే అని అన్నారు. కత్తి పెట్టేంబరు తేదీ తర్వాతికొన్ని పరికరాలు మనకు చేరాయన్నారు.

అత్యవసరంగా కావలసిన ఆయుధాలు, ఇతర పరికరాలు సమకూర్చుకోవలసిందిగా అనేక మిత్రదేశాలను భారతదేశం కోరిందని, సప్లయిలు రావడం ప్రారంభమైందని ఆ ప్రతినిధి చెప్పారు

సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ న్యూఢిల్లీలోని సోవియట్ రాయబారి శ్రీ యూథాంట్‌కు పంపారు.

చౌ ఎన్-లైతో మాక్డొనాల్డ్ చర్చలు

పెకింగ్, అక్టోబరు 31

చైనా ప్రధాని చౌ-ఎన్-లైతో భారతదేశంలో మాజీ బ్రిటిష్ హైకమిషనర్ మాల్కం మాక్డొనాల్డ్ తిరిగి సమావేశమై "సంప్రదాయపూర్వక సంభాషణలు" జరిపారని చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ - యీ కూడా హాజరైనారు. సమావేశం 80 నిముషాలపాటు జరిగింది.

చైనాలో 'ప్రైవేటు సమోదా'లో పర్యటించడానికి మాక్డొనాల్డ్ వచ్చారు; పెకింగ్‌లో మకాదుతోలాంగ కడిపారు; త్వరలో దక్షిణ చైనాలో పర్యటించబోతున్నారు.

దక్షిణ రోడీషియా రాజ్యాంగం సస్పెండ్ చేయాలని ఐరాస

సలిస్బరీ, అక్టోబరు 31

రేపటినుండి అమల్లోకి రానున్న దక్షిణ రోడీషియా రాజ్యాంగాన్ని సస్పెండు చేయాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానమునాయిదాను ఐరాస భద్రతా కౌన్సిల్ ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని 45 ఆసియా-ఆఫ్రికా దేశాలు ప్రతిపాదించాయి మధ్య ఆఫ్రికన్ భూభాగంలోని వివిధ జాతులు, రాజకీయ గ్రూపులమధ్య రాతి కుదిరించేందుకై బ్రిటన్, శాలిస్‌బరీ ప్రభుత్వాలతో సంభాషణలు జరపవలసిందిగా ఐరాస కార్యదర్శి యూథాంట్‌ను కోరక అంశంపూడా తీర్మానంలో ఉన్నది

తీర్మానానికి అనుకూలంగా 81, ప్రతికూలంగా దక్షిణ ఆఫ్రికా, పోర్చుగల్ రేగాలు ఓటువేశాయి

అమెరికాలో సహా 17 రాజ్యాలు ఓటింగులో పాల్గొనలేదు. 9 మంది ప్రతినిధులు హాజరుకాలేదు.

అసత్యవార్తలపై సింహళ ప్రతినిధిఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 31

పరిస్థితుల్లో కెంటికి యుద్ధ విరమణను కోరుతూ సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే ప్రధాని నెహ్రూకు టెలిఫోన్ పంపిందన్న వార్త అబద్ధమని ఢిల్లీలోని సింహళ హైకమిషనరేటు ఖండించారు ఇటీవల ఉభయ ప్రధానులమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు మినహా మరేట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు నడవలేవని ఆయన చెప్పారు.

జాంగ్ ప్రాంతంలో చైనా ఫిరంగికాల్పులు

మిగిలిన సరిహద్దు ప్రాంతమంతటా ఎట్టి ఘటనలూ లేని స్థితి

న్యూఢిల్లీ, నవంబరు 1

తవాంగ్‌కు కొద్ది మైళ్ళ దూరంలో ఉన్న జాంగ్ ప్రాంతంలో భారతగస్తీ సైనికులు ఎదురు దాడులతో ముందుకు పోగుతూనే ఉన్నారు. ఈ గస్తీ సైనికులపై చైనా ఫిరంగులు బారు చేయబడ్డాయి అయితే భారత సైనికులెవరూ మరణించలేదు ఈ సంఘటన తప్పితే తూర్పు సరిహద్దులోగాని, లడక్‌లోగాని ఎట్టిమార్పు లేదు

కొండలతో నిండిన జాంగ్ లోని జాంగ్‌పోక్ పోరాటంలో ఒక ముఖ్యాధికారి 9 మంది సైనికులు మరణించారు చైనా సైనికులకు నష్టాలు ఇంతకంటె ఎక్కువ.

లడక్‌లోని సరస్సు దుట్టూ ఉన్న కొండలలో మందు కురవడం ప్రారంభమైంది. తూర్పు సరిహద్దులో కొద్దిగా మంచు పడుతున్నది.

భారత రక్షణ శాఖ భారత సైనిక వైఖరి సమస్యను అంతర్జాతీయ రెడ్ క్రాస్ ద్వారా తీసుకుంది అంతర్జాతీయ రెడ్ క్రాస్ చైనాతో త్వరలో ఈ విషయమై మాట్లాడనున్నది.

క్యూబాపై తిరిగి అమెరికా దిగ్బంధనం

వాషింగ్టన్, నవంబరు 1

ఈ వేళ తెల్లవారుజామునుండి అమెరికా ప్రభుత్వం క్యూబాపై వొక దిగ్బంధనాన్ని తిరిగి అమలుజరిపింది

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ గతరాత్రి జారీచేసిన ఉత్తరువుల మేరకు దిగ్బంధనం తిరిగి అమలు జరగబడుతున్నదని అధ్యక్ష కార్యాలయాధికారి పీర్ సాలింగర్ తెలిపాడు. క్యూబాకు బదులు కార్యదర్శి యూథాంట్ వెళ్ళిన పని జరుపుప్రయత్నాలేదు కాబట్టి, దిగ్బంధనాన్ని తిరిగి అమలు జరుపవలసి వచ్చిందని అమెరికా అధికారుల కథనం.

తనిఖీకి ఒప్పుకోము అని ఫైడల్ కాస్ట్రో

కీవెస్ట్, నవంబరు 2

క్యూబా ఆయుధాలపై ఎవరికీ తనిఖీ చేయనీయనని ప్రధాని ఫైడెల్ కాస్ట్రో గతరాత్రి క్యూబా ప్రజలకు ఒక టెలివిజన్ ప్రసంగంలో తెలిపా.

"మన రక్షణ సాధనాలను గురించి ఎవరికీ నిర్దేశాలు సమర్పించనీ అవసరమునకులేదు"అని ఆయన ఆప్రసంగంలో తెలిపాడు.

క్యూబాలోని స్వాంటియాగో నౌకాశ్రయం దాన్ని అమెరికా భారీ చేయాలని మరొకసారి కోరి చెప్పాడు.

సోవియట్ హామీ

మాస్కో, నవంబరు 1

సోవియట్ ప్రజలు ఎల్లప్పుడూ క్యూబా ప్రజల పక్షాన్నే ఉంటారనీ, క్యూబాకి కావలసిన సహాయాన్నంతా అందిస్తామని సోవియట్ ఎత్తిలూ, రేడియో హామీ నిచ్చాయి.

"క్యూబాలోని సోవియట్ రాకెట్ స్థావరాలను తొలగించాలని నిర్ణయించుకోవడం బలహీనతకు నిదర్శనం అని అనుకోవడంకన్నా పెద్ద పొరపాటు మరొకటి ఉండదు"ని మాస్కో రేడియో హెచ్చరించింది

అమెరికానుండి క్యాస్ట్రో డిసెంబరు చివరి హామీలను మాస్కో రేడియో బలపరిచింది.

"స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకై పోరాడుతూన్న క్యూబాను దానిమీద దాడి నంటిగా బలిలి చేయాలని ఉద్దేశం సోవియట్‌కి ఏ లేదు క్యూబా రిపబ్లిక్‌కి సాయం చేయవలసిన బాధ్యత తనపై ఉన్నదని సోవియట్ యేటికీ భావిస్తుంది.

శ్రీ టి. యన్. కౌల్

న్యూఢిల్లీ, నవంబరు 2

సోవియట్ యూనియన్‌లో భారతరాయబారిగా నియమించబడిన శ్రీ టి. యన్. కౌల్ మాస్కోకు నేడిక్కడ నుండి బయలుదేరి వెళ్ళారు.

సరిహద్దు సమస్యపై మాక్మిలన్ వైఖరి

విచారకరమని నుక్రుమా; పరిస్థితిని అధ్వాన్నంచేసే చర్యలకు దిగవద్దని విజ్ఞప్తి

అక్రా, అక్టోబరు 31

చైనాపై పోరులో భారతదేశానికి అస్త్రశాల సహాయాన్ని బ్రిటన్ అందజేసుందని కామన్స్ సభలో ప్రధాని మాక్మిలన్‌చేసిన ప్రకటన తనను తీవ్రంగా అందోళన పరుస్తున్నదని, తనను విచారగ్రస్తునిచేసిందని ఘనా అధ్యక్షుడు న్క్రుమా నుక్రుమా ఒక లేఖలో మాక్మిలన్‌కు తెలియపరచారు

మాక్మిలన్ నుక్రుమా గారికి ఈ లేఖలోని అంశాలను ఇక్కడి అధ్యక్ష కార్యాలయం నేడు ప్రకటించింది.

ఇప్పటి దురదృష్ట పరిస్థితి మరింత అధ్వాన్నం అయే పనిచేయ కుండా అందరూ నిగ్రహం చూపితే శాంతి గురించి పెద్ద యత్నం కృషి చేసినా వారికి తాను దృఢంగా విశ్వసించుతున్నట్లు మాక్మిలన్‌కు నుక్రుమా చెప్పారు.

ప్రస్తుత తగాదాను అంతం చేసేందుకై ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన ప్రతిపాదికను కనుగొనే దృష్టితో ప్రధాని నెహ్రూ, ప్రధాని చౌ ఎన్ లై, ప్రధాని నెహ్రూలతో తాను ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నానని నుక్రుమా మాక్మిలన్‌కు చెప్పారు.

రష్యా శాస్త్రవేత్తకు నోబెల్ బహుమతి

స్టాక్‌హోమ్, నవంబరు 1

భౌతిక శాస్త్రంలో ఈ సంవత్సరం నోబెల్ బహుమతి సోవియట్ భౌతిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ లెవ్ డావిడోవిక్ లాండోకు లభించింది

"ఘనీభూత పదార్థం గురించి ముఖ్యంగా ద్రవరూప హీలియం గురించి పరిశోధనలు జరిపి, మూడు దశాబ్దాలుగా ఈ రంగాలను నిర్వచించి సంస్కరించిన మేధావి" ఈ బహుమతిని స్వీకరించినట్లు నోబెల్ బహుమతులు కమిటీకాగా తెలిపాడు.

కృష్ణమీనన్ గురించి రాష్ట్ర కాంగ్రెస్ ఎట్టి తీర్మానం చేయలేదట

హైదరాబాద్, అక్టోబరు 31

ఇటీవల జరిగిన రామ్ కాంగ్రెస్ కార్యకర్గ సమావేశంలో రక్షణ శాఖా మంత్రి పదవినుండి శ్రీ వి. కె. కృష్ణ మీనన్‌ను తొలగించాలనిఒక తీర్మానానికి సవరణ ప్రతిపాదించ బడిందని, కాని కొందరుసభ్యులు, శ్రీ వి. వి. రాజాలో పాటు దానిని వ్యతిరేకించారనీ తెలుస్తుంది. కాని నల్లో తిరుగిడ్డి, రాజాం పేశ్వరరావు నాగ్లు కృష్ణమీనన్‌ను తొలగించాలనే భావం వెంటనే మరో తీర్మానాన్ని ప్రతిపాదించారు ఈ తీర్మానాన్ని కొంతసేపు చర్చించిన మీదట దాన్ను విరమించారు. ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ప్రధాని నెహ్రూకు అధికారంగా తెలియ జేశారు కాబట్టి ఈ తీర్మానం ఉత్తర సంబంధించుకోవడం జరిగినట్లు తెలుస్తోంది.

అదిలాబాద్ జిల్లాలో మాంగనీస్ గనులు

అధికార పత్రికా ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 31

ఆంధ్రప్రదేశ్‌లోని అదిలాబాద్ జిల్లాలో మొట్టమొదటి సారిగా మాంగనీసు గనులను కనుగొన్నారు.

ఇది ప్రఖ్యాతిగాంచిన మధ్యప్రదేశ్, బ్రాకుళేంలోని మాంగనీసు గనులలాంటివి కావని ఒక అధికార పత్రికా ప్రకటన తెలుపుతున్నది. నీటూ అనుచోట భూమికి పెద్దభారంలో శిలలను నున్నట్లు,ఇనిమూడు అడుగులలోతుగా, వెయ్యి అడుగుల పొడవున వ్యాపించి వున్నట్లు తెలిసింది ఇక్కడ ఖనిజం చాలానాణ్యమైందనీ, భాస్వరం,గంధకం, ఇతర లవణాలు ఇందులోదాదాపు లేవనీ అంటున్నారు. కున్నపు రాయితో కలిసి యీ ఖనిజం వుంది.

అదిలాబాద్ జిల్లాలో కన్నపు రాయి చాలా విస్తృత ప్రాంతంలో వా పింది వున్నది. అందువలన యీ ఖనిజం ఇంకా వుండవచ్చు, దీనంతటిని గురించి గనులు - భూగర్భ విభాగాలు పరిశోధన సాగిస్తున్నాయి.

పక్షిమ రాజ్యాల సలహాకు పాకిస్తాన్ తిరస్కృతి

కాశ్మీరును ఐరాస సైన్యాలకు అప్పగిస్తేనే భారత్‌తో వైరం మానగలమని అయూబ్

కరాచి, అక్టోబరు 31

చైనాతో నేడు పోరాడవలసిన పరిస్థితులలో భారతదేశాన్ని ఇబ్బంది పెట్టనని బ్రిటన్, అమెరికాలకు హామీ యివ్వడానికి పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ నిరాకరించాడు

పాకిస్తాన్‌నుండి ఈ విషయంలో ఒక రకమైన "పెద్దమనిషి" ఒడంబడిక సంపాదించాలని బ్రిటన్, అమెరికాలు చేసిన ప్రయత్నాలు పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకున్న దృఢనిర్ణయం మూలంగా ఫలించలేదని లండన్ విలేకరులు పంపించిన వార్తలను నేడు పాకిస్తాన్ పత్రికలు ప్రకటించాయి.

పాకిస్తాన్‌తో ఆ రకమైన ఒడంబడిక జరిగితే పాకిస్తాన్ సరిహద్దులో నేడు వుండబడిన సుమారు అయిదు లక్షల భారతీయ సైనికులను చైనా సరిహద్దులకు తరలింపడానికి వీలుపడుతుంది.

కాశ్మీరు సమస్యపై, తూర్పు సమస్యలపై పాకిస్తాన్‌తో చర్చలు, తగాదాలను భారతదేశం 'శాంతి యుతంగానూ, న్యాయసమ్మతంగానూ" పరిష్కరించుకోగలదని భారతదేశం హామీ యివ్వనిదే పశ్చ

స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, అక్టోబరు 30

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం, తుని, మున్సిపాలిటీల స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలాన్ని వచ్చేనెల (డిసెంబరు) 1 నుంచి మరో మూడు నెలలపాటు పొడిగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

Rc 15920/62 F 9 (4)
Dt. 19—10—62

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
అప్పరు గోదావరి డివిజన్, రాజమండ్రి

కలప వేలం నోటీసు

(1) అప్పర్ గోదావరి డివిజను కలప వేలం నోటీసు నిబంధనల ననుసరించి రాజమహేంద్రవరం (రూరల్) ధర్మశేఖరం కలప డిపోలోనూ, మరియు కోటిలింగాల కలప డిపోలోనూ నిల్వయుంచబడిన సుమారు 30,000 ఘ అడుగుల టేకు, మామిడి జాతి కలప లాట్లు వారీగా 7—11—1962 తేదీ ఉదయం 11 గంటలకు అవుసరమైన మరుసటి దినములలోను అప్పరు గోదావరిజిల్లా ఫారెస్టు ఆఫీసర్ వారిచే గాని, వారిచే అనుమతిపొందిన మరియొకరిచే గాని వేలం వేయబడును.

3 శాతంలో పొడగడలచినవారు పాటకు పూర్వమే లాటు 1కి రు 500 చొప్పున ధరావత్తు కట్టవలయును. హెచ్చుపాటదారుడు ఆ వేలంలో పాటుతమ పాట ముగింపు లోగా పాట మొత్తములో 1/10 వంతు పొమ్ము చెల్లించవలయును. ఇతర వివరములకు అసిస్టెంటు కన్సర్వేటరు ఆఫ్ ఫారెస్ట్సు, పామిల్లు డివిజన్సు, రాజమండ్రిలోగాని, సర్కారు కలప డిపో లేండ్ఆఫీసులోగాని తెల్సుకొనవచ్చును.

సం॥ ఎ కె మాథూర్
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
గోదావరి అప్పరు డివిజన్,
రాజమండ్రి, 19-10-1962.

నేడే చూడండి!
విజయవాడ - శ్రీనివాస మహల్‌లో
అద్భుత భయంకర అపరాధ పరిశోధక చిత్రం

TOWER HOUSE

★ టవర్ హౌస్ ★
అజిత్, షకీలా, అన్సారి, భగవాన్
డైరెక్షన్ ఎన్. ఎ. అన్సారి. సంగీతం: రవి.
ఈ చిత్రంలో విచిత్రం - దయ్యాలకొంపలో దేవతాగానం
వినవచ్చే విధూరమే - తనివదని కిర్రుల శబ్దం.
అందరూ తప్పక చూడవలసిన చిత్రం
4-11-62 తేదీనుండి : కాకినాడ - ప్యాలెస్‌లో
— విజయా రైటు రిలీజ్.
NAVIN

దేశరక్షణ నిధికి ప్రజల విరాళాలు

గాంధీగ్రామ్, నవంబరు 1

ఇక్కడ శిక్షణ పొందుతున్న సాంఘిక విద్యాశిక్షణ అర్హసైబర్లు, ముఖ్యసేవకులు దేశరక్షణ నిధికి రు. 500 లు యిచ్చారు.

దక్షిణరైల్వే ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడశాఖ

దక్షిణరైల్వే ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ శాఖవారు రు. 100 రక్షణనిధికి యివ్వ నిర్ణయించారు. రైల్వే పనివారు దేశరక్షణ కృషికి సంపూర్ణ సహకారం యివ్వాలని బ్రాంచి కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

సంధ్యాల పి. డబ్ల్యు. డి. రిక్రియేషన్ క్లబ్

సంధ్యాల పి. డబ్ల్యు. డి. రిక్రియేషన్ క్లబ్ సభ్యులు ఒకరోజు జీతం యివ్వడానికి నిర్ణయించారు.

జీవితభీమా కార్పొరేషన్ గుంటూరు శాఖ

జీవితభీమా కార్పొరేషన్ గుంటూరు శాఖ రు 100 ప్రధాని రక్షణ నిధికి పంపుతూ తాము అన్ని విధాలదేశరక్షణ కృషిలో సహకరిస్తామని ప్రధానికి లేఖ వ్రాశారు.

కాకినాడ కార్మికుల నిర్ణయం

కాకినాడ బోటు కార్మిక సంఘం, స్టీవిడోర్ కార్మిక సంఘం, త్యాగి గుమాస్తాల సంఘం, పోర్టు అండ్ డాక్ కార్మిక సంఘాలవారు శ్రీ పి. ఎస్. శర్మ అధ్యక్షతన సంయుక్త సమావేశం జరిపి చైనా దుర్మార్గాన్ని ఖండించారు. దేశరక్షణ కృషికి సంపూర్ణ సహకారం యివ్వ నిర్ణయించారు. ఈ అత్యవసర పరిస్థితులలో ధరలను పెంచివేసి మరింత క్లిష్టపరిస్థితులకు లోనుచేసే సంఘ వ్యతిరేక శక్తులపట్ల ప్రభుత్వం జాగరూకత వహించాలని సమావేశంవారు కోరారు.

కిర్లంపూడి పంచదార మిల్లు కార్మిక సంఘం

పిఠాపురంలోని కిర్లంపూడి పంచదారమిల్లు కార్మికులు తమ ఒకరోజు జీతం రు 1608/- రక్షణ నిధికిగాను జిల్లా కలెక్టరు శ్రీ రామ్ కె. కేపాకు యిచ్చారు.

విశాఖపట్నంమండలకాంగ్రెస్

విశాఖపట్నం మండల కాంగ్రెస్ దేశరక్షణ నిధికి రు. 116 అందజేశారు.

విశాఖపట్నం పోస్టుకిలాసీల సంఘం రు. 600 నిధి పంపారు.

ఆంధ్రప్రదేశ్ మోటారు కాంగ్రెస్ విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ మోటారు యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. రామబ్రహ్మం లారీ యజమానులకు, కార్మికులకు, మోటారు సామాగ్రాల వ్యాపారులకు ఇందు కు సంబంధించిన వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేస్తూ దేశరక్షణ నిధికి విరివిగా విరాళాలివ్వాలనికోరారు.

కరీంనగర్ జిల్లాలో అఖిలపక్షకమిటీ ఎన్నిక

కరీంనగర్, అక్టోబరు 31

కరీంనగర్ జిల్లా పరిషత్ హాలులో అన్ని పార్టీల నాయకులు, పురప్రముఖులు సమావేశమై భారత జాతీయ రక్షణ సంస్థను ఏర్పరచారు. సమావేశానికి వచ్చినవారు చాలవరకు ప్రతివారు రు. 116 విరాళంగా జాతీయ రక్షణనిధికి యిచ్చారు. అడుగుటకు వచ్చినవారివల్ల రు. 1000, 5 వుంగరములు విరాళంగా లభించినవి. జిల్లా మొత్తం విరాళాలు యాభీలు ద్వారా పంపాలని నిర్ణయించటం జరిగింది. సమావేశానికి శ్రీ రమాపతిరావుగారు (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) అధ్యక్షత వహించారు.

నిధి వసూలు కమిటీకి శ్రీ రఘుపతిరావు (ఎం పిగారు అధ్యక్షులుగాను, శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (కమ్యూ), శ్రీ భాతీబక్షీ గ్రీక్ (మున్సిపల్ ఛైర్మన్) గార్లు ఉపాధ్యక్షులుగాను, శ్రీ సి హెచ్ వెంకట రామారావు (జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి), శ్రీ వి తిరుపతి (కో. ఆ. మా సొసైటీ అధ్యక్షులు) కార్యదర్శులుగా, శ్రీ వెంకటయ్య కోశాధికారిగా, తదితరులు 10 మంది ఎన్నికయ్యారు.

ద. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 31

రైల్వే కార్మికులందరు సరిహద్దు రక్షణకు ప్రభుత్వం తీసుకు నే చర్యలను సంపూర్ణంగా బలపరచవలసిందిగా, రైల్వే కళాశాలను సామర్థ్యంతో నిర్వహించుకూ, ప్రమాదాలు, జాప్యం, యితర లోపాలులేకుండా చూడాలనీ, ఆ విషయంగా తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలనీ, రక్షణ నిధికి విరివిగా సహాయం చేయాలనీ కోరుతూ దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి హెచ్ శేషరామశర్మ నేడు విజ్ఞప్తి చేశారు.

దేశరక్షణకు సంసిద్ధత

తంతితపాలా జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఉద్ఘాటన

విజయవాడ, అక్టోబరు 31

మాతృదేశ రక్షణకు ప్రభుత్వం చేస్తున్న పనుల చర్యలను తంతి తపాలా ఉద్యోగులు పూర్తిగా బలపరుస్తున్నారని తంతితపాలాశాఖ జాతీయసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి యస్. ఆర్. ఆంజనేయులు నేటి సాయంత్రం తనకు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ ఆంజనేయులు తిరిగి సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు స్థానిక తంతి తపాలా సమాఖ్య తరఫున యీ సన్మానసభ ఏర్పాటుచేశారు.

ఈ సభకు సమాఖ్య అధ్యక్షులు శ్రీ యం. రామకృష్ణ అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి స్వాగతం చెప్పారు.

శ్రీ ఆంజనేయులు గుణగణాలను గురించి శ్రీయుతులు వై. మానవరావు, బి. హెచ్. ఎల్లయ్య, ఎ వెంకటరావు, టి పద్మనాభన్, బూధర్, పి. వి. పి. ఆర్. శర్మ గార్లు ప్రసంగించారు.

వీరు తమ ప్రసంగంలో విజయవాడ, హైదరాబాదు పట్టణాలను 'బి' తరగతి పట్టణాలుగా చేయాలనీ, గృహనిర్మాణ పథకాలను అమలు పరచాలనీ, ప్రత్యేక ఆర్. యం యస్. డివిజన్ ఏర్పరచాలనీ మొదలైనవాటిని, ఉద్యోగుల సమస్యలను గురించీ ప్రసంగించారు.

శ్రీ ఆంజనేయులు తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేసి, కార్మికులలో విశ్వాసం అవసరమనీ, వివిధ యూనియన్లమధ్య సమన్వయం అవసరం ఉందనీ, జాతీయ సమాఖ్య ద్వారా అది సాధించుకోవచ్చునని తెలియజేశారు. తంతి తపాలా ఉద్యోగులమధ్య సమన్వయమే కాకుండా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరిమధ్య సమన్వయం అవసరమనీ, అందుకు ప్రయత్నించవలసనీ కోరారు.

ప్రస్తుతం దేశానికి వచ్చిన ప్రమాదం దృష్ట్యా కార్మికులు తమ సమస్యలను కొంతకాలం వాయిదా వేసుకోటానికి సిద్ధంగా ఉన్నారనీ, దేశరక్షకు తమ వంతు బాధ్యత నిర్వహించటానికి సిద్ధంగా ఉన్నారనీ కూడా తెలియజేశారు. (వి. వి)

ఈ జాతీయ విపత్కర స్థితిలో ధరలు పెంచడం దేశద్రోహం

ఢిల్లీ సభలో ప్రధాని నెహ్రూ ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 1

"ఈ జాతీయ విపత్కర పరిస్థితిలో వ్యక్తిలాభంకోసం ధరలు పెంచడం దేశద్రోహం" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ సెప్రస్ ప్రధానికి యిచ్చిన పౌరసన్మాన సభలో మాట్లాడుతూ ఖండించారు.

"శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"నాల్గురోజుల క్రితం భారత రక్షణ చట్టం జారీచేయబడింది. దేశద్రోహులపై దర్యాప్తు తీసుకోడానికి ప్రభుత్వానికి ఆ చట్టం అధికారమిచ్చింది. ధరలు పెంచడంద్వారా ఇతరులను బాధించి డబ్బు సంపాదించడం కూడా ద్రోహకరమే, దీనిని మనం అరికట్టాలి. ఈవిషయంలో సామాన్య ప్రజల సహకారాన్ని మనం తీసుకోవాలి. అయితే ప్రతివారు తమంతతాచే వ్యాయ నిష్ఠలుగా వ్యవహరించ కూడదు. దుండగీండ్రుగా ప్రవర్తించ కూడదు. అది హానికరం."

ధరల పెరుగుదలను అపమని వర్తకులకు శ్రీ పి. సి. నారాయణ విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 31

ఆంధ్రప్రదేశ్ రిటైల్ కిరాణా మర్చంట్సు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి సి నారాయణగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"మనదేశంపై చైనా జరిపిన దురాక్రమణ వల్ల ప్రతి భారతపౌరుడు ఎంతో కలవరపడుచున్న యీ తరుణంలో వర్తకులు చిల్లరు ప్రభుత్వంతో అన్ని విధాల సహకరించి తమ నిజాయితీని రుజువు పరచుకొన వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ సందర్భంలో వర్తకులెల్లరూ ధరల పెరుగుదలను అరికట్టుటలో ప్రభుత్వముతో సర్వవిధముల సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

'చైనా టుడే' నిషేధం

న్యూఢిల్లీ, నవంబరు 1

"చైనా టుడే" అన్న పత్రిక అక్టోబరు 26 వ తేదీ సంచికను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అందులో భారత - చైనా సరిహద్దును గురించిన అభ్యంతరకరమైన వ్యాసం ఉన్నదనీ, అది భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు భంగకరమనీ నిషేధాజ్ఞలో తెలిపారు.

సోదా

తిరువనంతపురం, నవంబరు 1

నగరంలో ఒక పుస్తకాలయంలో సోదాచేసి పోలీసులు చైనా సాహిత్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

జాండ్రపేట చూర్ణము

దగ్గు, యెగరొప్పు పాండు, వంశపుక్లస్వప్నము, మధుమేహము, అతిమూత్రము, కడుపునొప్పి, పురిశేషుడు - యీ వ్యాధులకు అమోఘముగా పని చేయగలదు.
వైద్యశేఖర - డా॥ గుత్తి నాగయ్య,
శ్రీ వెంకటేశ్వరాయుర్వేదాలయం,
జాండ్రపేట - చీరాల.

రాజమండ్రి కౌన్సిల్ చే రు. 5000 ల విరాళం

విరివిగా విరాళాల సేకరణకు పట్టణ కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం

రాజమండ్రి, నవంబరు 1

జాతీయ రక్షణనిధికి రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్ రు 5000 ను పంప నిర్ణయించింది రాజమండ్రిలోని ఇంకా పలు సంస్థలవారు జాతీయ రక్షణనిధికి ఉదారంగా విరాళాలిచ్చారు.

అక్టోబరు 30 వ తేదీన చైర్మన్ శ్రీ నిడదవోలు నరసింహంగారి అధ్యక్షతను మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిల్ ఈ క్రింది తీర్మానం చేసింది.

"భారతదేశ భూభాగాన్ని చైనా దురాక్రమణ చేయడాన్ని నిరసిస్తున్నాము. నెహ్రూ ప్రభుత్వాన్ని సర్వవిధాలా బలపరచాలి. యుద్ధంలోనూ తన పరిపాలనా రక్షణకు అసువులర్పించిన సైనికులకు జోహారులర్పిస్తున్నాము"

ఈ తీర్మానాన్ని వైస్ చైర్మన్ శ్రీ జి. యస్. కొలాశీదాస్ (కమ్యూ) ప్రవేశపెట్టారు.

విరాళాల వసూలుకు కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజల అఖిలపక్ష సైనిక సహాయనిధి కమిటీద్వారా విరివిగా విరాళాలిచ్చి జాతీయ సంరక్షణకు సహాయపడవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ రాజమండ్రి కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశానికి శ్రీ మూలిభొట్ల సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు. చైనా దురాక్రమణను ఖండిస్తూ సరిహద్దు పోరాటంలో అసువులర్పించిన యోధులకు జోహారులర్పిస్తూ సమావేశం వారు మరొక తీర్మానం చేశారు.

రాజమండ్రి వ్యాపారులు శ్రీ రవణం శ్రీరాములుగారు సైనిక సహాయ నిధి కమిటీ వారికి రూ 100 లు అందజేశారు.

రాజమండ్రి సేలాజీ హోల్సేలర్సు యూనియన్ వారు, సిబ్బంది, జాతీయ సైనిక సహాయ నిధికి రు 500/- పంపడానికి, రక్తదానం చెయ్యడానికి నిర్ణయించారు.

రాజమండ్రి కేంద్రపుగాకు పరిశోధనాలయోద్యోగులు డా॥ జి యస్. మూర్తి (డైరెక్టర్) గారి అధ్యక్షతను సమావేశమై, సిబ్బంది ఒకరోజు జీతం రూ 1150- సైనిక సహాయనిధికి పంపారు. ప్రతి సెలా తమజీతంలో ఒక శాతం సొమ్ముతో యుద్ధకాలబాండ్ సర్టిఫికెట్లు కొనడానికి, దేశంలో ఏమూల ఏపని చెయ్యడానికైనా ప్రభుత్వం పంపితే సంతోషంగా ఆ పని చెయ్యడానికి తీర్మానించారు.

రాజమండ్రి కలప వర్తక సంఘం వారు సైనిక సహాయనిధికి రు 500 లు ఇచ్చుటకు తీర్మానించారు.

రాజమండ్రి హోటల్ మర్చంట్సు రు. 1116 లు ఇచ్చారు. (వి వి)

అఖిలపక్ష కమిటీ సభ్యులు

గుంటూరు పట్టణంలో "జాతీయ రక్షణనిధి" వసూలుకై ఏర్పడిన అఖిలపక్ష కమిటీలో క్రింది ప్రముఖులున్నారు:

అధ్యక్షులు: శ్రీ మురారిలాల్ భువాల్కా, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎస్. వి. ఎల్. నరసింహారావు, కొత్త వెంకటేశ్వర్లు, కనపర్తి నాగయ్య ఎం ఎల్ ఏ, (కమ్యూ), జాగర్లమూడి చంద్రమౌళి, కె వై. నారాయణ, చేబ్రోలు హనుమయ్య ఎం.ఎల్.ఏ, వి. కె ఎస్. ప్రకాశరావు, కార్యదర్శులు: శ్రీయుతులు వీ మృత్యుంజయరావు, పి ఎస్ వెంకటేశ్వరరావు, కె మల్లయ్యలింగం (కమ్యూ), కె సుబ్రహ్మణ్యం, వి. సుబ్రహ్మణ్యం, కోశాధికారి, తూనుగుంట్ల వెంకట్రావుగార్లు

గుంటూరు పట్టణంలో జాతీయ వాలంటీరు దళాలను ఏర్పాటు చేసే నిమిత్తం పట్టణ కాంగ్రెసు సంఘం శ్రీ ఎస్ ఆర్. కోటేశ్వరరావుగారిని నియమించింది.

గుంటూరు అగ్రహారం మునిసిపల్ మిడిల్ స్కూలు విద్యార్థులు 30-10-62 వ మొదటిసారిగా రు. 17 లు విద్యార్థుల నుండి వసూలుచేసి జాతీయ సంరక్షణ నిధికి పంపించారు

గుంటూరు హోగాకు కార్మిక సంఘం వారు రు 1000 లు జాతీయ రక్షణ నిధికి పంప నిర్ణయించారు.

11 వవారం
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ బిత్రం
కులగోత్రాలు
నవయుగ విడుదల
నిర్మాత ఎం వి సుబ్బారావు * దర్శకుడు ప్రత్యగాత్మ
N.V.K.R.
వెండితెర నవల ప్రతులకు: మధు బుక్స్, మొగల్ రాజపురం, విజయవాడ - 2



సమర్పణ సత్యనారాయణ
2 వవారం
విజయ వర్మన్ ప్రొడక్షన్ సమర్పణ సి.కె.సి బిత్రం
పతిగారవమే సతికానందం
దర్శకత్వం K.J మహాదేవన్ * సంగీతం S.రాజేశ్వరరావు * మాటలు-పాటలు అనిశెట్టి
ఆంధ్ర వాణి నందన్ రాజ్‌కుమార్
KEVATHI

సంపాదకవర్గం. మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కొడాగర్తి రాజగోపాలరావు. ఏటుకూరి బలరామమూర్తి. విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్ వారిచే ప్రచురితము. ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొడాగర్తి రాజగోపాలరావు, వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంబెస్సీ, విజయవాడ-4